ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర


తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

బుధవారం 10 జూన్ 2026 | సంపుటి: 28 సంచిక: 70
Wednesday 10 June 2026 | Vol.No 28 Issue No .70
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in







## మహిళా సాధికారతకు మరో అడుగు

- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి







హైదరాబాద్,జూన్9 : మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని మిగతా 2లో..

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా
- 8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహిత విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ
- మీడియా సమావేంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,జూన్9 : తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా 2లో..

## ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

- ధనిక రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు
- ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే
- జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



జనగామ,జూన్ 9 : ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో మిగతా 2లో..

## పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

- పేదల ఆశలు నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం
- అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి





భద్రాద్రి కొత్తగూడెం,జూన్9 : గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల మిగతా 2లో..

## నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

- హైదరాబాద్ నగరంలో ఉరుములతో భారీ వర్షం
- ఎప్పటిలాగే లోతట్టు ప్రాంతాలు జలమయం
- అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్,జూన్9 : తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మిగతా 2లో..

## మొహర్రం ఊరేగింపునకు విస్తృత ఏర్పాట్లు

- మొహర్రం ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్,జూన్9 : ఈనెల 16న జరగనున్న మొహర్రం ఉరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో మైనారిటీ మిగతా 2లో..

## దేవాలయాల్లో చేనేత శాలువాలే అందించాలి

- మంత్రి కొండా సురేఖకు గజం అంజయ్య వినతిపత్రం ,
- సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ ,
- ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగం పరిశీలిస్తామని హామీ



హైదరాబాద్,జూన్9 : రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖను కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖను జూబ్లిహిల్స్ లోని వారి మిగతా 2లో..

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు...

- స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం
- పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు
- 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,జూన్9 : భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మిగతా 2లో..

## కాంగ్రెస్‌కు ఊహించని షాక్

- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ
- అఫిడవిట్‌లో వివరాలు దాచారన్న కారణంతో తిరస్కరణ
- బిజెపి అడుగడుగనా ఓట్ చోరీకి పాల్పడుతోందన్న కాంగ్రెస్
- ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి



భోపాల్,జూన్9 : కాంగ్రెస్ పార్టీకి అనుకోని ఘటన ఎదురయ్యింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి ఆమె రాజ్యసభ ఎన్నికల కోసం నామినేషన్ వేయగా.. అది తిరస్కరణకు గురైంది. నామినేషన్ పత్రాలతో సమర్పించిన అఫిడవిట్‌లో ఒక పెండింగ్ కేసుకు సంబంధించిన వివరాలను పూర్తిగా వెల్లడించలేదనే కారణంతో ఈ మిగతా 2లో..

## డిజిలైటేజషన్, ఎఐలదే కీలక భూమిక

- విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి
- టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సాగాలి
- విక్రమ సింహపురి స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు




నెల్లూరు,జూన్9 : ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య మిగతా 2లో..

## మోహన్ నాయక్ ఆస్తులు వందకోట్లకు పైగానే

- ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో సొదాలు
- భారీగా బంగారం, నగదు, ఆస్తులు గుర్తించిన ఎసిబి
- కిలో బంగారం, 60 లక్షల నగదు స్వాధీనం



హైదరాబాద్,జూన్9 : ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) ఈఎన్‌సీ మోహన్ నాయక్ నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత స్థాయిలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉదయం నుంచి తనిఖీలు కొనసాగాయి. మోహన్ మిగతా 2లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన బాధాకరం

- ఘటనపై ముగ్గురు నిపుణులతో కమిటీ ఏర్పాటు,
- బాధితులను పరామర్శించిన డిప్యూటి సిఎం పవన్



విశాఖపట్నం,జూన్9 : విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం స్టీల్ ఎ÷–లాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మిగతా 2లో..

## స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం

- గాయపడ్డ వారికి 10 లక్షల చొప్పున సాయం
- ప్రమాదఘటన జరగ్గానే కేంద్ర మంత్రుల రాక
- మంత్రి లోకేశ్ వెల్లడి



విశాఖపట్నం,జూన్9 : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గాయపడినవారికి మిగతా 2లో..

# సంపాదకీయం

## ట్రంప్‌కు వీసా దెబ్బ !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఇక ప్రపంచమంతా కూడా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాలు అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాలు, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాలు వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది కూడా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంకేతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలు జారీ అవుతుంటాయి. ఈ వీసాలు పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీలు భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వరకూ ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీలు అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీలు హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది. అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా? అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. ఇప్పటికే వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీలు.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాలు పెంచుకునే వీలుంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాలు భారతీయులకే దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణులు భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు. అమెరికాలో సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతులు అవసరమని ఇక్కడి నిపుణులు అభిప్రయాపడ్డారు. విధానపరమైన మార్పులు, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పలు వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకులు సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది.

## తెలుగు మహాసభలో పాల్గొన్న కవిత్రి తొట్ల వెంకటలక్ష్మి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9( విజన్ ఆంధ్ర) చిన్న గూడూరు నుండి కళాకారునిగ తొట్ల వెంకటలక్ష్మి కవయిత్రి తెలుగు మహాసభలో పాల్గొని కవిత్వం గురించి సాహిత్యం గురించి తెలంగాణ యాస భాషల గురించి ఆమె ఎంతో గొప్పగా ఉపన్యాసం ఇచ్చానని ఆమె తెలపడం జరిగింది. ప్రాణం పోస్తూ పద పదమంటూ పరుగులు తీసిన పల్లె జానపదం మన తెలుగు సంప్రదాయం సంస్కృతి కనుమరుగవుతున్న కళలు యువతరానికి అందించాలనే ఆలోచన తో సమాజ సేవలో భాగంగా కళాకారుల ప్రదర్శనలు తెలుగు మహాసభలో నిర్వహించామని దానికి మమ్ములను గొప్పగా సన్మానించారని ఆమె తెలిపారు. అష్ట కష్టాలు ఎదురైనప్పటికీ ఎదిరించుకుంటూ ఎదురెక్కుతున్న కలలు కళాకారులు కన్నుల పండుగగా కమనీయం గా రమణీయంగా ఎంతో అందమైన మన తెలంగాణ బతుకమ్మ ఆటపాటలు తెలుగు మహాసభలలో ప్రదర్శించడం జరిగింది. మన కలలను చూసి ఆనందించిన ఆంధ్ర వాళ్ళు ,ఆటపాట పనిలో పాట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆనందానికి అవధులు ఉండవు కలలు ఎవరి సొంతం కాదు ముసలా వయసా అనే భేదం లేకుండా పాల్గొనవచ్చు అనే సంప్రదాయాన్ని కొనియాడారు. సంస్కృతి సాహిత్యంలో గొప్ప మహనీయులు నడిచిన బాట ఈ కలల ఆట ఈ వారసత్వం దాశరధి గారి ధరణిలో గొప్ప సంగీతం ఉన్న సంస్కారం ఉన్న మన చిన్న గూడూరు వందల ఊర్లకు స్ఫూర్తినివ్వాలి మార్గదర్శి కావాలి నా పురిటి నేల జానపదాల జాతర జగమంతా మోత రా అంటూతొట్ల వెంకటలక్ష్మి కవయిత్రి అని నన్ను సన్మానించినందుకు సంతోషిస్తున్నానని ఆమె అన్నారు



## చేప ప్రసాదం వేస్తున్న యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్

బోడుప్పల్,జూన్ 9(విజన్ ఆంధ్ర) : ఏటా మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆస్తమా, ఇతర శ్వాసకోశ వ్యాధిగ్రస్తులకు చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తారు. ఈ సాంప్రదాయ వైద్యం 180 ఏళ్లకు పైగా కొనసాగుతోంది. మృగశిర కార్తె ప్రవేశాన్ని పురస్కరించుకుని బత్తిన కుటుంబ సభ్యులు పంపిణీ చేస్తారు. ఈ పంపిణీ లో గత 14 సంవత్సరాలుగా యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్ చేప మందు ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఉబ్బసం వ్యాధి గ్రహస్తులకు పంపిణీ చేస్తున్నారు.



## గ్రామ సభలో పాల్గొన్న ఎమ్ఆర్వో



వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్08(విజన్ ఆంధ్ర);-వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని , కల్లెడ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో లిప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలి లో భాగంగా గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది . ఈ గ్రామ సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఆర్డీఓ గ్రామసభ కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్ గా ఎమ్ఆర్ఓ వెంకటస్వామి , పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తుందని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాపాలన ముందుకు సాగుతుందని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు తీసుకువెళ్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్ వార్డు సభ్యులు చిరుత రమా, పిట్టల రాధిక, దోమ్మటి రాజు, చిరుత విజయ్, దాసరి యాకలక్ష్మి, ఆదొండ సాయిలు, ఏఎన్ఎం సంపూర్ణ గారు అంగన్వాడీ టీచర్ లలిత వివో ఏ లు సుజాత మహేశ్వరి ఆశా వర్కర్స్ శ్రీలత గ్రామ మహిళలు, యువకులు, పురప్రముఖులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జిల్లాలో ఎఫ్ ఎల్ ఎన్ బలోపేతానికి జిల్లా కార్యాచరణ ప్రణాళిక ఖరారు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 8, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలో ఎఫ్ ఎల్ ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ఫలితాల మెరుగుదలకు 2026 ˙27 విద్యా సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళికా వర్క్‌షాప్ సోమవారం మేడ్చల్ లోని ఐ డి ఓ సి , కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి, రేణుకా దేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డి. వేణు, జిల్లా రిసోర్స్ పర్సన్స్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో వార్షిక ఎఫ్ ఎల్ ఎన్, మూల్యాంకన ఫలితాలు, ఉపాధ్యాయుల అంచనా వివరాలు జిల్లాలోని అభ్యాస ధోరణులను సమీక్షించి, రాబోయే విద్యా సంవత్సరానికి సబ్జెక్ట్‌వారీ లక్ష్యాలను ఖరారు చేశారు.లక్ష్యాల సాధన కోసం స్కూల్ రెడినెస్ కార్యక్రమం, సబ్జెక్ట్‌వారీ రిమీడియేషన్ వ్యూహాలు, విద్యార్థుల అభ్యాస పురోగతి పర్యవేక్షణ, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల బలోపేతం, సహాయక పర్యవేక్షణ వ్యవస్థలు, సమీక్షా విధానాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్ సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు, ఉపాధ్యాయులు మెంటర్ల సామర్థ్యాభివృద్ధి, ప్రోత్సాహక వ్యవస్థలపై చర్చించారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయి ప్రాధాన్యతలు, కాలపట్టికలు, బాధ్యతలు, జవాబుదారీతన వ్యవస్థలను ఖరారు చేస్తూ ఎఫ్ ఎల్ ఎన్ ,లక్ష్యాల సాధనకు సంయుక్త కార్యాచరణ ప్రణాళికను ఆమోదించారు.

## విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాల అందజేసిన ఎస్పి



భూపాలపల్లి జిల్లా : 9 జూన్ ( విజన్ ఆంధ్ర ) విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాల ప్రదానంభూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందిని అభినందించి పోలీస్ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవా దృక్పథంతో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు.పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

## రాజకీయ పోరాటం ప్రజల మద్దతుతో సాగాలి

### అక్రమ ఫోన్ ట్యాపింగ్‌లతో కాదు
### సిట్ విచారణకు హాజరైన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
### రాజకీయ ప్రయోజనాల కోసమే ఫోన్ ట్యాపింగ్ జరిగిందా?
### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



బోడుప్పల్,జూన్ 09(విజన్ ఆంధ్ర):గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించడంతో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మంగళవారం విచారణకు హాజరయ్యారు. 2023 అక్టోబర్‌లో తన మొబైల్ నంబర్‌ను ఫోన్ ట్యాపింగ్‌కు గురిచేసినట్లు అధికారులు విచారణలో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో తన తండ్రి తోటకూర వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం తన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు భావిస్తున్నానని అజయ్ యాదవ్ పేర్కొన్నారు.విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన అప్పటి అధికార ప్రభుత్వం నిఘా వ్యవస్థలను దుర్వినియోగం చేసి ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. తన తండ్రి విజయం దిశగా సాగుతుండటాన్ని తట్టుకోలేక అప్పటి మంత్రి మల్లారెడ్డి కుట్రపూరితంగా ఈ చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ పోరాటం ప్రజల మద్దతుతో సాగాలని, నిఘా వ్యవస్థలు లేదా అక్రమ ఫోన్ ట్యాపింగ్‌ల ద్వారా కాదని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిట్ అధికారులను కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదు ఫలితం బాబు నాయక్ తండాలో బడి బాట కార్యక్రమం ప్రారంభం

### ఫిర్యాదు చేసిన బిజెపి నాయకుడు డాక్టర్ సీతారాం నాయక్ మొదటగా తన కుమారునికి అడ్మిషన్ తీసుకోవడం జరిగింది



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 08వ వార్డు బాబు నాయక్ తండా సాంక్రియా తండా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మరియు గిరిజన పిల్లల విద్యాభివృద్ధి లక్ష్యంగా బడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల 08వ వార్డు బీజేపీ ఇంచార్జ్ డా. ధరంసోతు సీతారాం నాయక్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించి, బాబు నాయక్ తండా మరియు సాంక్రియా తండా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, బడి బాట కార్యక్రమం నిర్వహించకపోవడం, పాఠశాల భవనాల దుస్థితి మరియు మౌలిక సదుపాయాల కొరత వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజూా), విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు బాబు నాయక్ తండాలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ఉచిత విద్య, యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు, విద్యా కిట్లు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా డా. ధరంసోతు సీతారాం నాయక్ తన కుమారుడిని బాబు నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో తొలి అడ్మిషన్‌గా చేర్పించారు. మొత్తం 14 మంది విద్యార్థుల పేర్లు నమోదు కాగా, వారిలో 5 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. ధరంసోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ, బడి బాట కార్యక్రమం ప్రారంభం కావడం సంతోషకరమని, అయితే పాఠశాల భవనాల మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చెట్లు నాటి సంరక్షించాలి

### రేంజ్ అధికారి కమాలుద్దీన్

నారాయణపేట, జూన్ 9 ( విజన్ ఆంధ్ర) చెట్లు ప్రగతి పదానికి మెట్లని ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి సంరక్షించాలని అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ కమాలుద్దీన్ తెలిపారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎక్లాస్పూర్ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయితీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమలుద్దీన్ మాట్లాడుతూ నేడు మనం నాటిన చెట్లే రేపు మహా వృక్షాలుగా మారి మనకు జంతువులకు పక్షులకు నీడనిస్తాయని తెలిపారు. ఎలాంటి శుభకార్యాలు జరిగిన ఒక మొక్క నాటి గుర్తు చేసుకోవాలన్నారు.



## ఎనుమాముల ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్09(విజన్ ఆంధ్ర);- త్రైమాసిక తనిఖీ షెడ్యూల్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను పరిశీలించారు.గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణపై పరిశీలించారు.ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్ మరియు ఎన్నికల విభాగ డిటి రంజిత్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతి

**మలక్కా జలసంధికి అతిసమీపంలో జీఎన్ఐ ప్రాజెక్టు**

న్యూఢిల్లీ,జూన్9: గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతులు ఇచ్చింది. రూ.13వేల కోట్లతో పౌర-సైనిక విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ఐఎన్ఎస్ బాజ్ వద్ద ఇప్పటికే ఉన్న నావికాదళ విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనను పక్కనపెట్టింది. పర్యావరణపరంగా వైవిధ్యమైన ద్వీపంలో రూ.81వేల కోట్లతో ప్రకటించిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఇప్పటికే రాజకీయ దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం గమనార్హం. పౌర, సైనిక అవసరాలు తీరేలా గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. భౌగోళిక పరిమితుల వల్ల ఇప్పటికే ఉన్న ఐఎన్ఎస్ బాజ్ ఎయిర్‌స్టేషన్ వద్ద రన్‌వేను విస్తరించేందుకు దీర్ఘకాలికంగా ఉన్న ప్రణాళికను పక్కనపెట్టాల్సి వచ్చింది. రానున్న ఐదేళ్లలో దీని నిర్మాణం పూర్తికావొచ్చని సమాచారం. నికోబార్ దీవి మలక్కా జలసంధికి అతిసమీపంలో ఉండటంతో జీఎన్ఐ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని రక్షణరంగ వర్గాలు వివరించాయి.

# డిప్యూటీ సీఎం చేత సబ్ స్టేషన్లు. శంకుస్థాపన.. ప్రారంభోత్సవలు

**-వ్యవసాయం విద్యుత్ అవసరాలపై ప్రాధాన్యం**
**-దేవాదుల ప్రాజెక్టుతో సాగులో అభివృద్ధి...**
**-రుణ మాఫీ, ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు..**
**-ఉచిత విద్యుత్ పథకం ప్రజలకు ప్రయోజనం**
**-మహిళా సంఘాలు, సంక్షేమ పథకాల అమలు...**
**-ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ కట్టుబాటు**
**-ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ. 60.62 కోట్ల వ్యయంతో విద్యుత్ అభివృద్ధి పనులు..**
**-డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క**



హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్( విజన్ఆంధ్ర)జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ. 60.62 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు విద్యుత్ అభివృద్ధి పనులకు సంబంధించిన నూతన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తూ పేదల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఘనపూర్ (స్టేషన్) ప్రాంత అభివృద్ధికి ఈ విద్యుత్ సబ్ స్టేషన్లు కీలకమన్నారు. ఒకప్పుడు వలసలకు కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతం దేవాదుల ప్రాజెక్టు, ఉచిత విద్యుత్ వల్ల వ్యవసాయ అభివృద్ధి సాధించిందని తెలిపారు. రైతుల ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రఘునాథపల్లి 132 కేవీ సబ్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, లైన్ షిఫ్టింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కూడా కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. రైతులు, ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరా రైతు సేవా కేంద్రాల మహిళలకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు మరింత స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అనంతరం టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ....రూ. 60.62 కోట్ల వ్యయంతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్లను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లోడ్ మేనేజ్‌మెంట్ మెరుగుపడటంతో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉంటుందని తెలిపారు. అదేవిదంగా ట్రాన్స్‌కో సీఎండీ మాట్లాడుతూ.. విద్యుత్ రంగ అభివృద్ధి కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. అధిక లోడ్ సమయంలో సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ ద్వారా సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయని, వ్యవస్థ మరింత బలపడుతుందని వివరించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు
## విద్య రంగం లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

**-విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలి కలెక్టర్**
**-జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , సన్మానాలు**
**- 560 ఆ పై మార్కులు సాధించిన ఉత్తమ ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మాన సత్కార ప్రశంసలు**



-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విజన్ ఆంధ్ర మెదక్ బ్యూరో విద్య రంగం లో మెదక్ జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం: పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. విద్యారంగంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. సమాజంలో వ్యక్తి నీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు . విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటి లలో స్థానాన్ని పొందడానికి, ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్థాయి లో ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కలుషితానికి తావుండకూడదు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**పిల్లలకు చిన్నప్పటి నుంచే పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలు, గర్భిణులు భోజనం చేస్తారని అందువల్ల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారి భోజనం విషయంలో పరిశుభ్రతలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఐ.డి. ఓ సి సమావేశ మందిరంలో ప్రపంచ ఆహార భద్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, సి.డి.పి. ఓ లు పాల్గొనగా నవీన్ ఆహార భద్రత, పరిశుభ్రత పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతలు పాటించాలని, వంట చేసే ఆయాలు పరిశుభ్రంగా ఉండడం, చేతులు బాగా కడుక్కుని వంట సామానులు, ఆహార పదార్థాలు ముట్టుకోవడం వంటివి చేయాలని సూచించారు. కూరగాయలు బాగా కడిగిన అనంతరం వాటిని వాడటం, పాత్రలు సబ్బుతో కడిగి వేడి నీళ్లతో శుభ్రం చేసుకోవడం, స్టోర్ రూమ్ కు మంచి గాలి, వెలుతురు ఉండే విధంగా చూసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సరిగ్గా ఉడకని చికెన్ ఒక గర్భిణి తింటే గర్భిణితో పాటు కడుపులో ఉన్న శిశువు సైతం అనారోగ్యానికి గురవుతుందని ఉదాహరణగా చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలు తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు చిన్నప్పటి నుంచే నేర్పించాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, డి.సి.పి.ఓ రాంబాబు, సి.డి.పి. ఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారమే ఎస్టీయు లక్ష్యం

**వనపర్తి జిల్లా అధ్యక్షులు నరసింహనాయుడు**
**ఘనంగా ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవం**



ుసవనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర) విద్యా మరియు ఉపాధ్యాయ రంగంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్టేట్ టీచర్స్ యూనియన్ (ౠఖ) నిరంతరం కృషి చేస్తోందని ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు నరసింహనాయుడు పేర్కొన్నారు. ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సంఘ కార్యాలయంలో ఆయన ఘనంగా పతాకావిష్కరణ చేశారు. ుఈ సందర్భంగా నరసింహనాయుడు మాట్లాడుతూ.. 1947లో స్థాపించబడిన స్టేట్ టీచర్స్ యూనియన్ నేటితో 80 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని హర్షం వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, మరియు విద్యాభివృద్ధి కోసం సంఘం అలుపెరగని పోరాటం చేస్తోందని కొనియాడారు. ఉపాధ్యాయుల వేతనాలు, పదోన్నతులు, సేవా భద్రత వంటి ఎన్నో కీలకమైన అంశాలపై ఎస్టియు ముందుండి పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు.ుప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, విద్యా రంగంలో వచ్చిన అనేక మార్పులు, సంస్కరణలలో ౠఖ ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషించిందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి, విద్యార్థుల శ్రేయస్సుకు సంఘం చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ 80 సంవత్సరాల ప్రస్థానంలో ఎంతో మంది నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలు తమ రక్తాన్ని ధారపోసి సంఘాన్ని బలోపేతం చేశారన్నారు. భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో ఉపాధ్యాయ సంక్షేమం, విద్యా నాణ్యత పెంపు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యాలుగా ముందుకు సాగుతామని ఆయన పిలుపునిచ్చారు. ుఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎస్టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. హరిప్రసాద్, పూర్వ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎస్ టి యు ముఖ్య నాయకులు ఎండి. మైనరుద్దీన్, కె. ఈశ్వర్ గౌడ్, జి. వెంకటేశ్వర్ రెడ్డి, కే. రామచందర్, వెంకటేష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శివశంకర్, సత్యనారాయణ తదితర ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన వారికి రుణాలు అందించడంలో బ్యాంకులు చొరవ చూపాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**-వనపర్తి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకం విడుదల**
**-రూ. 5,990 కోట్లతో భారీ ప్రణాళిక.. లక్ష్యాలు దాటిన బ్యాంకులకు ప్రత్యేక అభినందనలు**



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ణజజ) మరియు డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ (ఞూ=జ) సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల ద్వారా చేపట్టిన రుణాల పురోగతిపై కలెక్టర్ ఈ సమావేశంలో సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, ఎం ఎస్ ఎం ఈ, విద్య, స్వయం సహాయక సంఘాల, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు పై కేటగిరి వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 5,990 కోట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని విడుదల చేశారు. విడుదల చేసిన వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం బ్యాంకులు ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. రుణాల మంజూరులో సిబిల్ స్కోర్‌ను ఒక ప్రమాణంగా పరిగణించినప్పటికీ, అర్హులైన రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి లబ్ధిదారులు రుణాల కోసం తిరస్కరణకు గురికాకుండా బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో కొన్ని బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నాయని, అటువంటి బ్యాంకులు వెంటనే తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. బ్యాంకులు అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించి వ్యవసాయం, స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (మీవీజు) తదితర రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలని కోరారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన తదితర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత గడువులో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కోరారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ పథకాలను సమీక్షించిన కలెక్టర్ లబ్ధిదారులకు రుణాల మంజూరులో ఆలస్యం అవకుండా కారణాలను తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పథకాల విషయంలో బ్యాంకులు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు అయిన సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన కు సంబంధించి ప్రతి బ్యాంకు లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఖాతాదారులందరికీ ఈ బీమా పథకాలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల కింద రుణాలు తీసుకునే ప్రతి ఒక్క లబ్ధిదారుకు బీమా పథకాలను వర్తింపజేయాలని తెలియజేశారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా రుణాల విషయంలో బ్యాంకులు ఆలస్యం చేయకుండా, నిబంధనల మేరకుహొహొరుణాలను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అలాగే విదేశీ విద్య లేదా ఉన్నత విద్య కోసం అధిక మొత్తంలో రుణాలు అవసరమైన విద్యార్థులకు విద్యా రుణాలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల మంజూరులో లక్ష్యాలను సాధించడమే కాకుండా అంతకుమించి రుణాలను మంజూరు చేసిన మూడు బ్యాంకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ ప్రతినిధులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, మెమెంటోను అందజేశారు. ఇక జిల్లా కేంద్రంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రతినిధులకు ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ప్లంబింగ్, కుకింగ్, ఏసీ రిపేరు వంటి వాటికి బాగా డిమాండ్ ఉందని, అటువంటి కోర్సులను అందుబాటులో ఉంచి ఆసక్తి కలిగిన వారికి శిక్షణ అందించాలని సూచించారు. అంతేకాకుండా, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రానికి సంబంధించి అందజేస్తున్న కోర్సుల గోడ పత్రికను ఆవిష్కరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన రూ. 5,339 కోట్ల వార్షిక రుణ లక్ష్యాలకు గాను జిల్లాలో ఉన్న బ్యాంకులన్నీ రూ. 4,943 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద నిర్దేశించిన లక్ష్యాలకు గాను 92.58% రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా నాబార్డ్ డి డి ఎం మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రణాళిక రూపొందించడానికి కావాల్సిన సమాచారాన్ని వివిధ శాఖల వారిని కోరడం జరిగిందని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, ఆర్బీఐ ఎల్డిఓ డాక్టర్ ప్రదీప్ చంద్ర, నాబార్డ్ డి డి ఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం మురళీకృష్ణ, ఎస్బిఐ ఆర్ఎం శ్రీ చరణ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్, ఇతర బ్యాంకు ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి క్రియేటర్ ఎకానమీ సమ్మిట్ విజయవంతం



హైదరాబాద్, జూన్ 09 (విజన్ ఆంధ్ర) : అమరావతి సమీపంలోని చినకాకానిలో భారత్ డీఎంఎఫ్, ఆర్‌టీఐహెచ్, ఏపీఐఎస్ సంయుక్తంగా నిర్వహించిన 'క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్-2026' విజయవంతమైనట్లు నిర్వాహకులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ఘటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మందికి పైగా డిజిటల్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కంటెంట్ సృష్టి, ఏఐ, క్రియేటర్ మోనిటైజేషన్, ఐపీఆర్, బ్రాండ్ భాగస్వామ్యాలపై నిపుణులు సెషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'క్రియేటర్స్ జోన్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2026' ప్రదానం చేశారు. భారత్ డీఎంఎఫ్ చైర్మన్ విశ్వ సీఎం, ఉపాధ్యక్షులు విపిన్ ఉన్ని, ఏపీఐఎస్-ఆర్‌టీఐహెచ్ సీఈఓ ధాత్రి రెడ్డి, ట్రూజోన్ సోలార్ బై సన్‌టెక్ సీఈఓ జక్కుల శ్రీనివాస్, తెనాలి డబుల్ హార్స్ ఎండీ శ్యామ్ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. క్రియేటర్ ఎకానమీ ద్వారా యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.


# వీణా విజయన్‌కు ఇడి నోటీసులు 12న కొచ్చిలో విచారణకు హాజరు కావాలని ఆదేశం

తిరువనంతపురం,జూన్9: సీఎమ్ఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి 'ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన శుక్రవారం కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్సల్టెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది.

# మూడు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి

## కలెక్టర్ ఆదర్శ్ సురభినీటిపారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి -సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశం

వానపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.హామంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల




ప్రాజెక్టుల భూసేకరణ అంశంపై అధికారులు ప్రథమ ప్రాధాన్యతగా పనిచేయాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు రానున్న మూడు నెలల్లో పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హామొదటి ప్రాధాన్యతగా బుద్ధారం పెద్ద సముద్రం కు సంబంధించి 101 ఎకరాలు, గణప సముద్రం కు సంబంధించి 164 ఎకరాలు, తూముకుంట, సంగినేనిపల్లి కల్వకు సంబంధించి 94 ఎకరాల భూ సేకరణ వేగంగా అడుగులు ముందుకు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైన పేర్కొన్న భూములకు సంబంధించి మొత్తం ఎంతమంది రైతులు ఉంటారు, వారిలో పట్టా రైతులు ఎంతమంది అనే వివరాలతో డేటా తయారు చేయాలన్నారు. జిల్లాస్థాయి నెగోసియేషన్ కమిటీ ఏర్పాటు చేసి తేదీలు ఖరారు చేసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి నష్టపరిహారం గురించి చర్చించాలన్నారు. కమిటీ సమావేశం గురించి ముందస్తుగానే రైతులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జులై మొదటి వారంలోగా ఆయా భూములకు సంబంధించి అవార్డులు పూర్తి చేసే విధంగా పనులు ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.హాహాసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్య ప్రకాష్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగోను వణికిస్తున్న ఎబోలా

## ఇప్పటికే 101 మంది మృత్యువాత

న్యూఢిల్లీ,జూన్9: మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కిపులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం వైరస్ తీవ్రత పెరుగుతోందని, కొన్నిరోజుల తర్వాత తీవ్రత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వ్యాధి నిర్ధరణ.. వైరస్‌కు సరైన టీకా, చికిత్స లేకపోవడం సవాళ్లుగా మారాయని తెలిపారు.

# కాప్రా సర్కిల్ పరిదిలో అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు..!

## అక్రమ నిర్మాణాలన్ని అధికారుల అండగండ దండలతోనే అంటున్న ప్రజలు

## అక్రమ నిర్మాణాలు వెనుక బడా నాయకుల పేర్లు వాడుకుంటున్న యజమానులు

కాప్రా/ జూన్ 9 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఈ అక్రమ కట్టడాలకు దాదాపు నాయకులు జి. హెచ్.ఎం.సి. అధికారుల అండదండలతోనే అంటూ ప్రజలు అభిప్రాయపడుతున్నారు జి. హెచ్.ఎం.సి. నిబంధనలకు తుంగలో తొక్కి ఇష్ట రాజ్యాంగ పెంట్ హౌస్ లు, అక్రమ నిర్మాణాలు చేస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మౌనం వెనుక మతలబ్ ఏమిటి అని వాపోతున్నారు బిల్డింగ్ నిర్మాణ అనుమతుల కొరకు దరఖాస్తు చేసి అనుమతులు రాకముందే నిర్మాణాలను ప్రారంభించటం విరుద్ధంగా ఉందని ఫిర్యాదులు చేసిన చలనం లేని అధికారులు అప్పుడప్పుడు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు కొన్ని నిర్మాణాలను కొనసాగిస్తున్నారన్నారు కొన్ని నిర్మాణాలను స్థానికుల ఒత్తిడి మేరకు పాక్షికంగా కూల్చిన వెంటనే తిరిగి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు



అధికారుల నుండి అనుమతులు రాకుండానే నిర్మాణాలు ప్రారంభించడం ఏమిటి అని స్థానికులు అధికారులను నిలదీస్తే వారికి నాయకుల అండదండలు ఉన్నాయని బహటంగానే అధికారులు బయట చెప్పటం విచిత్రంగా ఉందన్నారు అంతేకాదు వారు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులే వాకల్త పుచ్చుకోవడం చూస్తే మ్యామ్య ల మత్తులో జోగుతున్నారని అవగతమవుతున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ విద్యార్థి భారీ విరాళం..!

## మైనింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధునికీకరణకు రూ.92 లక్షలకు పైగా విరాళం..!

కాప్రా/జూన్ 8. (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓ.యూ) ఇంజనీరింగ్ విద్య, పరిశోధనల అభివృద్ధిలో మరో కీలక మైలురాయిని చేరుకుంది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యూ.సీ.ఈ-ఏ) మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం 1960 బ్యాచ్‌కు చెందిన విశిష్ట పూర్వ విద్యార్థి, అమెరికాకు చెందిన టెల్లా సకామోటో ఫౌండేషన్ ప్రతినిధి శ్రీ టెల్లా గోపాల్ రావు రూ.92 లక్షలకు పైగా విలువైన 1,10,000 అమెరికన్ డాలర్ల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళంలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం అభివృద్ధి కోసం 1,00,000 డాలర్లు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కోసం 10,000 డాలర్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవ వైస్-ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ... శ్రీ టెల్లా గోపాల్ రావు తమ మాతృసంస్థ పట్ల చూపుతున్న నిబద్ధతకు ఈ విరాళం నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా మైనింగ్ రంగం వేగంగా



మారుతున్న నేపథ్యంలో ఈ నిధులు పరిశ్రమలు ▪విద్యాసంస్థల మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తాయని, విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశోధనలు చేపట్టి వాస్తవ సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, వీసీ ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర నాయక్, ప్రముఖులు శ్రీ బిక్కి రమేష్ కుమార్, శ్రీ డి.ఎన్. ప్రసాద్, శ్రీ కె. శ్రీనివాస్, శ్రీ పి. సర్వేశ్వర్ రావు, శ్రీ బుద్ధ ప్రకాష్, శ్రీ రాఘవాచారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగు, ప్రొఫెసర్ సుశీల, ప్రొఫెసర్ ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# పొందడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చు: కలెక్టర్ కె. హరిత




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 09: విజన్ ఆంధ్రజిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు వృత్తి విద్యా కోర్సులలో ఉచితంగా శిక్షణ తీసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జైనూర్ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి విద్యా కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించేందుకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు 3 నెలల పాటు హైదరాబాద్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందని, కాబట్టి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు మొత్తం 8 రకాల వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇస్తున్నారని, శిక్షణ పూర్తికాగానే ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు 3 నెలల పాటు హైదరాబాద్‌కు వెళ్లి శిక్షణ పొందడానికి ముందుకు రావడం చాలా సంతోషకరమని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

లిశిక్షణ ఇచ్చే 8 రకాల కోర్సులు:లి

1. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ (Assistant Electrician)
2. ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్ (False Ceiling Technician)
3. వెల్డింగ్ మరియు ఫ్యాబ్రికేషన్ (Welding Ê Fabrication)
4. ద్విచక్ర వాహనాల రిపేరింగ్ (Two`Wheeler Repairing)
5. హోటల్ మేనేజ్మెంట్ (Hotel Management)
6. ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ - బాలికలకు మాత్రమే (Front Office Elecutive)
7. ఎలక్ట్రికల్ హోమ్ అప్లయన్స్ రిపేరింగ (Electrical Home Appliances Repairing)
8. ఏసీ (ూజ) రిపేరింగ్

ఈ 8 రకాల కోర్సులలో 3 నెలల పాటు ఉచిత శిక్షణ పొందిన తర్వాత వంద శాతం (100%) గ్యారెంటీగా ఉద్యోగ/స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు ఈ 3 నెలల శిక్షణా కార్యక్రమం ఉంటుందని, జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ముందుకు వచ్చి హైదరాబాద్‌లోని శిక్షణా కేంద్రాన్ని సందర్శించి శిక్షణ పొందాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు, జిల్లా ఉపాధి శాఖ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ (ఫ్రీణూ) మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పారదర్శకంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ కె. హరిత




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9: విజన్ ఆంధ్ర జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ూఎజ), సామాజిక ఆరోగ్య కేంద్రాలలో (జఎజ) విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో పారదర్శకంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ భవన సముదాయం నుండి జిల్లాలోని అన్నిూఎజ, జఎజ ల వైద్యాధికారులు, సిబ్బందితో అదరపు కలెక్టర్ యువరాజు మర్మాట్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు అనుగుణంగా వైద్యులు, హెల్త్ సూపర్వైజర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా సిబ్బంది హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నిషన్ యాప్ (ఖీుఎవ =వఎశీస్త్రఅటఱశీఅ -ూజూజూ) ద్వారానే ప్రతి ఒక్కరూ విధిగా హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది యొక్క పనితీరును, యాప్ హాజరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ూఎజ ల పరిధిలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన మందులు, టీకాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, క్షేత్రస్థాయిలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం ఉప వైద్యాధికారి నాగేందర్ జిల్లా పరిధిలోని వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.20 లక్షల విలువైన 102 మొబైళ్ల రికవరీ

## మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ నరసింహ

సూర్యాపేట, జూన్ 09:(విజన్ ఆంధ్ర)జిల్లాలో పోగొట్టుకున్న, చోరీకి గురైన సుమారు రూ.20 లక్షల విలువైన 102 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు జిల్లా ఎస్పీ నరసింహ అందజేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సెల్‌ఫోన్ రికవరీ మేళాలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకుని పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు లోనై మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని హెచ్చరించారు. గత ఏడాదిలో జిల్లాలో మొత్తం 1,744 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. మొబైళ్లు తిరిగి పొందిన బాధితులు జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సైబర్ వారియర్స్, పోలీసు సిబ్బంది, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్

## -వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జూన్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 9 విజన్ ఆంధ్ర కొమురం భీం ఆస్వాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి టౌన్షిప్ లోని లికేఎల్ మహేంద్ర భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి కలవైన శంకర్‌లి మాట్లాడుతూ పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు జూన్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టనున్నాయని, ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా పెరుగుతున్న ఇంధన ధరలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ధరలను వెంటనే తగ్గించాలని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారింది. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు పప్పులు, నూనెలు, కూరగాయల వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'అచ్చే దిన్' వస్తాయని చెప్పి, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జేబులకు చిల్లులు పెడుతున్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం, సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల




నియంత్రణలో పూర్తిగా విఫలమైందని ఎద్దేవాచేశారు. ఆదాయాలు పెరగడం లేదు కానీ, ఖర్చులు మాత్రం రెట్టింపవుతున్నాయి. దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది." ధరల పెరుగుదలతో సామాన్యుడిని లూటీ చేస్తున్న బిజెపి పాలన నశించాలి." "అడ్డూ అదుపూ లేని ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణం."బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, చివరకు కూరగాయల ధరలు కూడా సావన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ఇల్లు గడవడమే భారంగా మారి భవిష్యత్తు మరింత అంధకారమవుతుందని అన్నారు. 2014 మే నెలలో పెట్రోల్ ధర లీటరుకు సుమారు రూ. 72 ఉండేది. ఇటీవల ధరలు పెరిగి ప్రస్తుతం రూ. 111 కొనసాగుతున్నాయి. 2014లో డీజిల్ ధర లీటరుకు రూ.55 ఉండేది. కానీ కాలక్రమేణా పన్నుల పెరుగుదల కారణంగా పెట్రోల్, డీజిల్ ధరల మధ్య వ్యత్యాసం తగ్గిపోయింది. ప్రస్తుతం డీజిల్ ధర లీటరుకు రూ.103 వరకు పలుకుతోంది. 2014 మార్చిలో గృహ వినియోగ సబ్సిడీ సిలిండర్ ధర కేవలం రూ.410.50 గా ఉండేది. గత పదేళ్లలో ప్రభుత్వం సబ్సిడీలను క్రమంగా ఎత్తివేయడం, ప్రస్తుతం సాధారణ వినియోగదారులకు సిలిండర్ ధర రూ.1240/- చేరింది. వాణిజ్య సిలెండర్ ధర రూ. 1600/- ఉన్న ధర బిజెపి పాలనలో అది రూ.3367/- కు చేరింది. వంట నూనెల అవసరాల కోసం ఎక్కువగా ఇతర దేశాల (మలేషియా, ఇండోనేషియా వంటి దేశాల) దిగుమతులపై ఆధారపడుతున్నాం. 2014 లో కేజీ రూ. 90/- లోపు ఉన్న సన్ఫ్లవర్ ఆయిల్, కోవిడ్ సమయంలో మరియు అంతర్జాతీయ సరఫరా సమస్యల వల్ల రూ. 200 వరకు కూడా వెళ్లింది. ప్రస్తుతం (2026 లో) మార్కెట్ కాస్త స్థిరపడి బ్రాండ్ను బట్టి రూ. 160 మధ్య కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా వాడే కందిపప్పు ధరల్లో గత పదేళ్లలో భారీ మార్పు వచ్చింది. 2014 లో కిలో రూ.75 లోపు ఉన్న కందిపప్పు, ప్రస్తుతం డబుల్ ధరై రూ. 165 వరకు పలుకుతోంది. మినపప్పు, పెసరపప్పు ధరలు కూడా ఇదే రీతిలో పెరిగాయి. ఈ కార్యక్రమంలో లిసిపిఐ జిల్లా కార్యదర్శి బద్రి సాయికుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోమ తిరుపతి, ఆత్మకూరి చిరంజీవి, రెబ్బెన మండల కార్యదర్శి రాయిల్ల నరసయ్యలి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట జూన్ 09:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మార్కెట్ అభివృద్ధి, రైతులకు అందించాల్సిన సౌకర్యాలు, రానున్న సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లపై డైరెక్టర్లతో విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కమిటీపై ఉందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. మార్కెట్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు గుర్తింపు, క్రమశిక్షణ మరియు వృత్తిపరమైన విధానాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో యూనిఫారాలు అందించుటపై సమావేశంలో సభ్యులు చర్చించారు. కార్మికులందరికీ ఒకే విధమైన యూనిఫారాలు అందించడం వల్ల మార్కెట్‌లో నిర్వహణ సులభతరం కావడంతో పాటు వారి సేవలకు మరింత గౌరవం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్దీన్, డైరెక్టర్లు ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సింహాచారి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, షేక్ అబ్దుల్ కరీం, మాద్గుల నవీన్, ఉప్పల సత్యనారాయణ, మెడిమేలపు దామోదర్ రెడ్డి, గోపగాని పెద్ద వెంకన్న, దాసరి తిరుమలరావు, గోగుల పద్మ సత్తిరెడ్డి, యూడీసీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి చోరీ కేసులో పురోగతి

## నేపాలీ దంపతులు అరెస్ట్

## భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం

హైదరాబాద్,జూన్ 9:గచ్చిబౌలి చోరీ కేసులో నేపాలీ దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్-నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాలో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త ప్రకాశ్ ఇంట్లో నెల రోజుల క్రితమే నేపాలీ దంపతులు కమలా షాహీ, విమల్ షాహీ పనికి చేరారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలతో దంపతులు పరారయ్యారు.

# అపోలో ఫార్మసీలో ఉద్యోగ అవకాశాలు

## జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 09 ( విజన్ ఆంధ్ర ) : అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు జూన్ 11 గురువారం ఉదయము 10:30 గంటలకు " జాబ్ మేళా " ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ లో సుమారు 100+ పోస్టులు ఫార్మసిస్ట్ ,ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్ పోస్టులు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని వీటికి నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ అర్హులని తెలిపారు. ఇట్టి ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా,డి-ఫార్మ ,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, హైదరాబాద్ లో ఉన్నాయని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక అయినా వారికీ నేరుగా ఉద్యోగం కల్పించబడును అని ఆయన అన్నారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## హెచ్1 బి వీసాపై ట్రంప్‌కు షాక్

### లక్ష డాలర్ల ఫీజుపై కోర్టు కొట్టివేత

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. హెచ్1బీ వీసాల కోసం ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష డాలర్ల సుమారు రూ. 85 లక్షలకు పైగా భారీ ఫీజును అమెరికా ఫెడరల్ న్యాయస్థానం కొట్టేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా చట్ట విరుద్ధమని బోస్టన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్ సోమవారం తీర్పు వెలువరించారు. విదేశాల్లో ఉంటూ అమెరికా తాత్కాలిక వలస వీసా హెచ్1బీకి ఎంపికైన వారు ఈ భారీ మొత్తాన్ని చెల్లించాలని గత సెప్టెంబరులో ట్రంప్ ప్రభుత్వం నిబంధన తీసుకురాగా.. దీనిని సవాలు చేస్తూ అమెరికాలోని 20 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ బోస్టన్ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన జడ్జి, అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు నేరుగా ఇలాంటి పన్నులపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేశారు. ఈ భారీ వసూలు పెనాల్టీ కాదని, చట్ట విరుద్ధమైన పన్ను అని ప్రకటిస్తూ ఆ నిబంధన చెల్లదని కొట్టిపారేశారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో ఐటీ సహా పలు రంగాలకు చెందిన వేలాది మంది విదేశీ నిపుణులకు, ముఖ్యంగా భారతీయ టెక్కీలకు పెద్ద ఊరట లభించింది.

# బడిబాటలో 20శాతం అదనపు నమోదు సాధించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జూన్ 09:(విజన్ ఆంధ్ర)జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు పలు కీలక అంశాలపై చర్చించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ఈ ఏడాది విద్యార్థుల నమోదును కనీసం 20 శాతం పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో జీరో ఎన్రోల్మెంట్ విద్యార్థులు లేని కారణంగా మూతపడిన పాఠశాలలను గుర్తించి, ఈ విద్యా సంవత్సరం నుండి వాటిని పునఃప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు కొత్తగా మంజూరైన 91 పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇన్స్ట్రక్టర్లను, ఆయాలను త్వరితగతిన నియమించాలన్నారు. విస్తృత ప్రచారం నిర్వహించి ఈ కేంద్రాలలో



చిన్నారులను పెద్ద సంఖ్యలో చేర్పించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ర్యాంపులు, వెస్ట్రన్ టాయిలెట్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఇప్పటికే మంజూరైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్లు, కంప్యూటర్లు నిరంతరం పనిచేసే స్థితిలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్ సౌకర్యం లేని పాఠశాలల వివరాలతో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచి, డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రాధాన్యత అని అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ వెబెక్స్ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు హరికృష్ణ, సూర్యనారాయణ, రేణుక దేవి, పూలన్, వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనపై అవగాహన సదస్సు

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి,జూన్ 9,(విజన్ ఆంధ్ర)గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రైకార్ ద్వారా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన కార్యక్రమాలపై గిరిజన యువతకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఉచిత నైపుణ్య శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయడం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో లభించే ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలను పొందాలంటే సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, వృత్తిపరమైన శిక్షణ ఎంతో అవసరమని ఆయన అన్నారు.ముఖ్యంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయగలమని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గిరిజన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన యువతి, యువకులకు నిపుణులైనా ముగ్గురు కౌన్సెలర్ల ద్వారా ప్రేరణాత్మక (మోటివేషన్) శిక్షణ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయాలతో పాటు వివిధ ట్రేడ్లలో అందించే ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, వాటి ద్వారా లభించే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. అలాగే గిరిజన యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలపై కూడా అవగాహన కల్పించారు. యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా



అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ గిరిజన యువతి, యువకులకు హైదరాబాద్‌లోని మెగా స్కిల్ సెంటర్‌లో నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కోర్సును బట్టి శిక్షణ కాలవ్యవధి మూడు నుంచి ఆరు నెలల వరకు ఉంటుందని చెప్పారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.డొమైన్ , నాన్-డొమైన్ అంశాలలో నైపుణ్య శిక్షణ అందించబడుతుందని తెలిపారు. డొమైన్ కోర్సుల్లో టూరిజం, హోటల్ మేనేజ్‌మెంట్, బ్యూటీషియన్ కోర్సులు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ తదితర కోర్సులు ఉంటాయి. నాన్-డొమైన్ అంశాల్లో సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు వంటి అంశాల్లో శిక్షణ అందించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎ. నిర్మలా, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యం.ఛత్రు నాయక్, కౌన్సిలింగ్ నిపుణులు రవి శంకర్, పి. రాంబాబు, నేహా డాలీ, గిరిజన యువతి, యువకులు, డి.టి.డి.ఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రికార్డులను పరిశీలించి విధుల నిర్వహణపై దిశానిర్దేశం

### బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశం


### సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ

సూర్యాపేట జూన్ 09:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ వద్ద గల సూర్యాపేట డివిజన్ డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం సందర్శించారు. సంబంధిత పోలీస్ అధికారులతో కలిసి కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను నిశితంగా పరిశీలన చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారికి త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షించాల్సి డిఎస్పీకి తెలియజేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలివేదింపులకు, దాడులకు గురైన వారికి బరోసా, ధైర్యం కల్పించాలని షీ టీమ్స్, భరోసా సెంటర్స్ సిబ్బందికి ఎస్పీ నరసింహ సూచించారు, మహిళా, పిల్లల రక్షన చట్టాలు, శిక్షల గురించి అవగాహన కల్పించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని ఆదేశించినారు. జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల మహిళా భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాలను జిల్లా ఎస్పీ సందర్శించి కార్యలయం నంధు నిర్వహిస్తున్న రికార్డ్స్ ను పరిశీలించారు, సిబ్బంది నిర్వహిస్తున్న పనులులు, మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను



పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి, ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలి, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి, రద్ధి ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు.వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ లు రాజశేఖర్, వెంకటయ్య, ఆర్ఎస్ఐ సురేష్, బారోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ,ఏఎస్ఐ లు సైదాభి, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.

# సాంస్కృతిక వేదికను ప్రారంభించిన బ్లెండర్స్ ప్రైడ్ డ్రింకింగ్ వాటర్




హైదరాబాద్, జూన్ 09 (విజన్ ఆంధ్ర) : బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ 'బ్లెండర్స్ ప్రైడ్ రిజర్వ్‌డ్ ఎక్స్‌పీరియెన్సెస్' పేరుతో కొత్త సాంస్కృతిక వేదికను ప్రారంభించిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రుచిని కేవలం ప్రముఖ చెఫ్ కూనల్ కపూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లైవ్ గ్యాస్ట్రో-ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పారు. సంగీతం, సువాసనలు, స్పర్శానుభూతి, ప్రత్యేక రుచి అనుభవాలను సమ్మిళితం చేస్తూ పాల్గొనేవారికి వినూత్న అనుభూతిని అందించిందని తెలిపారు. ఆధునిక వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రుచిని బహుళ ఇంద్రియ అనుభవంగా మలిచేందుకు ఈ వేదికను రూపొందించామని తెలిపారు. రుచి చూడటానికి పరిమితం చేయకుండా చూడటం, వినటం, అనుభూతి చెందడం వంటి బహుళ ఇంద్రియ అనుభవంగా పరిచయం చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. చండీగఢ్, గురుగ్రామ్, జైపూర్ తర్వాత కొల్‌కత్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమం దేశంలోని కీలక నగరాల్లో మరో 10కిపైగా ఈవెంట్లతో కొనసాగనుందని తెలిపారు.

# పాలమూరు యూనివర్సిటీ హాస్టల్‌లో విద్యార్థి అనుమానాస్పద మృతి



మహబూబ్‌నగర్, జూన్ 9, (విజన్ ఆంధ్ర)పాలమూరు యూనివర్సిటీహాస్టల్‌లో ఓ విద్యార్థి ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఫిర్యాదు వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన తుప్పరి కృష్ణయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమారుడు తుప్పరి కార్తీక్ (23) పాలమూరు యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ పీజీ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. వేసవి సెలవులు ముగియడంతో జూన్ 8 సాయంత్రం 6.30 గంటల సమయంలో యూనివర్సిటీకి వెళ్లాడు.మంగళవారం ఉదయం 9.30 గంటల సమయంలో కార్తీక్ సహచర విద్యార్థులు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో కృష్ణయ్య మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. హాస్టల్‌లోని 33వ గదిలో కార్తీక్ లోపల నుంచి తలుపు వేసుకుని బెడ్‌షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నట్లు సమాచారం అందింది. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఉదయం 10.11 గంటలకు మృతి చెందినట్లు విధి నిర్వహణలో ఉన్న వైద్యులు నిర్ధారించారు.మృతదేహాన్ని పరిశీలించిన వైద్యులు మెడ చుట్టూ ఉరి కారణంగా గాయాల గుర్తులు ఉన్నట్లు గుర్తించగా, శరీరంపై ఇతర గాయాలు లేవని తెలిపారు. అనంతరం యూనివర్సిటీ అధికారులు, సహచర విద్యార్థులను కృష్ణయ్య విచారించగా, ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో కార్తీక్ గదిలో ఉరివేసుకున్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సహ విద్యార్థి జయంత్ గది బయట నుంచి గమనించి పలుమార్లు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో బలవంతంగా తలుపు తెరిచారని, అనంతరం వంశీకృష్ణ, సెక్యూరిటీ గార్డు నర్సింహ కలిసి కార్తీక్‌ను కిందకు దించి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.అయితే తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి కృష్ణయ్య ఫిర్యాదులో పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# పోలేరమ్మకుమొక్కులు చెల్లించుకున్న కుర్వకులస్తులు

నారాయణపేట, జూన్ 9 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ లో కురువ కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని ఎంతో కన్నుల పండుగగా నిర్వహించారు.ముందుగా అమ్మవారికి సమర్పించేందుకు బోనాలను తమ తమ ఇంటిలో నియమ నిష్టలతో తయారు చేసుకొని సాయంత్రం అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు డబ్బు మేళాలతో గ్రామపురవీధుల గుండా ఊరేగింపుతో అమ్మవారి దేవాలయానికి చేరుకున్నారు.అనంతరం మహిళలు అమ్మవారికి సమర్పించేందుకు బోనాలతో దేవాలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేపట్టి అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా కురువ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ



సంవత్సరం కూడా అమ్మవారిని బోనాలతో మేకలు కోళ్లు లతో అమ్మవారికి సమర్పించి తమ తమ మొక్కులను తీర్చుకుంటామనితెలిపారు.

# అసంపూర్తి రోడ్డును వెంటనే పూర్తి చేయాలనీ మాస్ లైన్ ఆందోళన బాట - బి. రాము



నారాయణపేట, జూన్ 9 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట్నియోజకవర్గం లోని అప్పక్ పల్లి కోటకొండ,కోయిల్ కొండ అసంపూర్తి రోదును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపడుతున్నట్లు సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము,డివిజన్ కార్యదర్శి కాశినాథ్ తెలిపారు.మంగళవారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతునారాయణపేట జిల్లా కేంద్రం నుండి మహబూబ్నగర్ జిల్లా కేంద్రాని కలిపే ప్రధానమైన రెండు వరుసల రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. కొడంగల్ నియోజక వర్గం రోడ్డు పనులన్నీ వెంట వెంటనే పూర్తవుతాయి. కానీ నారాయణపేట నియోజక వర్గ రోడ్లు ఎందుకు అసంపూ ర్తిగా మిగులుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. నారాయణపేట కొడంగల్ రెండు నియోజకవర్గాలు రెండు కళ్ళలాగా నాకు ఉంటాయి అని పిసిసి అధ్యక్ష హోదాలో రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో మాట్లాడారనీ గుర్తు చేశారు. కొడంగల్ రోడ్లు మాత్రమే పూర్తి అవుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలో పని చేస్తే బిల్లులు తొందరగా వస్తాయని కాంట్రాక్టర్లు అక్కడి రోడ్లనే పూర్తి చేస్తున్నారు. నారాయణపేట నియోజకవర్గ రోడ్లను కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదన్నారు. అసంపూర్తిగా పనులు చేశారు. అప్పకుపల్లి నుండి కోటకొండ మధ్యలో నాలుగు కిలోమీటర్లు, కోటకొండ గ్రామంలో రెండు కిలోమీటర్లు, కోటకొండ కోయిలకొండ మధ్యలో ఆరు కిలోమీటర్లు రోడ్డును పూర్తి చేయాల్సి ఉందన్నారు. అధికారులకు, ప్రజాప్రతిని ధులకు ఎన్నిసార్లు విన్న వించినా చలనం లేదని అన్నారు. దీంతో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఉదయం 9 గంటలకు కోటకొండ భగత్ సింగ్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కు చేరుకుంటుందన్నారు. 16న నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా లో రాస్తారోకో, 17న ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పై మూడు రోజుల అప్పక్ పల్లి, కోటకొండ, కోయిలకొండ రోడ్డు సాధన ఉద్యమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి యాద గిరి, మండల కార్యదర్శి బి నరసింహ, గ్రామ కార్యదర్శి హాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, రైతు సంఘం జిల్లా నాయకులు బాలకృష్ణ, టియుసిఐ జిల్లా నాయకులు ఎదురింటి నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్ రాములు, పి వై ఎల్ నాయ కులు సలీం,మంగలి హనుమంతు, నారాయణపేట టౌన్ నాయకులు నజీర్ అహ్మద్, హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# హోమ్‌కేర్ నర్సులకు విదేశీ ఉద్యోగ అవకాశాలు

### -జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్-09(విజన్ ఆంధ్ర)తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల నియామకానికి ఈ నెల 9, 10 తేదీలలో భారీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు.కతార్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సులుగా నియామకాలు చేపడుతున్నామని, బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎమ్ పూర్తి చేసి కనీసం రెండేళ్ల నర్సింగ్ అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులు రోజుకు 12 గంటలు, వారానికి ఆరు రోజులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు రూ.1.14 లక్షలు) వేతనంగా అందజేస్తారని వెల్లడించారు. అదనంగా ఉచిత వసతి, వైద్య సదుపాయం, రవాణా, వీసా మరియు విమాన ప్రయాణ ఖర్చులను సంస్థ భరిస్తుందని తెలిపారు.నమోదు చేసుకున్న నర్సులకు హైదరాబాద్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 9440052081, 9440051763, 9440052592, 9440049645 నంబర్లను సంప్రదించవచ్చని, తమ బయోడేటాను tomcomglobal@gmail.com కు పంపాలని సూచించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతగా పూర్తి చేయాలి


### అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్

మెట్ పల్లి 09 (విజన్ ఆంధ్ర):ప్రజాపాలన ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా మెట్ పెల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన వార్డు సభ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు.సమావేశంలో మెట్ పెల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అలాగే వార్డు పరిధిలోని మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించి, అందిన వినతులు మరియు ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే వార్డు సభల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరు పల్లి లో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి 45పండ్లుపలహారాలతో పూజలు నిర్వహించిన గౌడ కులస్తులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి జూన్ 9సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల కేంద్రంలో గౌడ కుల మహిళా సంఘం ఆధ్వర్యంలో అధిక జేష్టమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని లోక కళ్యాణార్థం గౌడ సంగతుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రతి ప్రసాద ఒక రకము 33 సంఖ్యతో అమ్మవారికి 45 రకాల ప్రసాదాలు పండ్లు స్వీట్లు నానా విధ రకాల ప్రసాదాలు అమ్మవారికి గౌడ కుల మహిళ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా గౌడ కుల మహిళా సంఘం



సభ్యులు మాట్లాడుతూ అమ్మవారు లోకాన్ని సంరక్షిస్తూ పంటలు బాగా పండే విధంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని అందరూ సుభిక్షంగా ఉండాలని కాపాడాలని కోరుతూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సామూహిక అధిక జ్యేష్ట మాస అధిక వాయనం సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళా సభ్యులు మరియు గౌడ కుల పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అభిషేకం నిర్వహించి అమ్మవారికి వాహనం సమర్పించి తీర్థ ప్రసాద స్వీకరించినారు

# సమాజాభివృద్ధికి విద్యావ్యవస్థ మూలం

## నూతన రీతులతో బోధిస్తూ యువతరాన్ని మేల్కొల్పాలి
## ఇంటర్ విద్యా సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జూన్ 09:(విజన్ ఆంధ్ర)సమాజం గాడి తప్పకుండా అభివృద్ధి దిశలో పయనించాలంటే దానికి విద్య వ్యవస్థ మూలమని, అలాంటి విద్యా వ్యవస్థ ఉపాధ్యాయులు, ఆధ్యాపకుల చేతిలో ఒక ఆయుధం లాగా ఉన్నదని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉద్బోధించారు.. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అధ్యాపకులు పాత పద్ధతిలో కాకుండా నూతన రీతులలో యువతను మేల్కొల్పి, పిల్లలు ఆకట్టుకునేలా పాఠాలు బోధించి వారిని ఉన్నత స్థితిలో నిలపాలని సూచించారు. ఒక తరం నుంచి మరో తరానికి మార్పు అనేది అది ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని గుర్తు చేశారు. విద్యార్థుల జీవితాలను రూపకల్పన చేసే అదృష్టం ఉపాధ్యాయ లోకానికి ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ప్రతి ఒక్కరు సంకల్పంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు ఏఐ, ఆన్లైన్ కోర్సెస్, ఫిజిక్స్ వాలా తదితర ఇన్నోవేషన్ విధానంలో బోధన ఉండాలన్నారు. ఇంటర్లో ఫలితాలు తగ్గిన దాని గురించి కాకుండా భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారనేది ఆలోచించాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సంకల్పంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాలలోనే అధ్యాపకులకు, విద్యార్థులకు ఎక్కువ నైపుణ్యం ఉంటుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందన్నారు . ఆయా కళాశాల వారీగా గత సంవత్సరం ఫలితాలపై అధ్యాపకులతో చర్చించి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిఐఈఓ బి. సులోచన రాణి మాట్లాడుతూ గత సంవత్సరం మొదటి సంవత్సరంలో 60.54 శాతం, ద్వితీయ సంవత్సరంలో 66.83 ఉత్తీర్ణత శాతం సాధించినట్లు వివరించారు. ఈ విద్యా సంవత్సరం మరింత ఉన్నతమైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాల ప్రిన్సిపల్ పి. యాదయ్య, రాజమోహన్, వెంకటరమణ రెడ్డి,విజయ నాయక్, హరిప్రసాద్, గీతాబాయి, మృత్యుంజయ, వెంకటరమణ లతోపాటు ఆయా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# గంజాయి పార్టీ పై పోలీసుల దాడి

## పాతబస్తీకి చెందిన ఆయుర్వేద డాక్టర్ అరెస్ట్

హైదరాబాద్,జూన్ 9 నగరంలోని పాతబస్తీ చంద్రాయణగుట్ట బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పార్టీపై పోలీసులు దాడులు చేశారు. క్రిస్టల్ టౌన్‌షిప్‌లోని ఓ ఇంటిలో గంజాయి పార్టీ జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. గంజాయి సేవిస్తున్నట్లు గుర్తించి... ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 220 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఊటీ, కొడైకెనాల్ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ఈ దాడుల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు అతౌల్లాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మెడికల్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రకటించారు.

# పోలీసు వాహనాల పాత విడిభాగాల బహిరంగ వేలం విజయవంతం

## పారదర్శకంగా నిర్వహించిన అదనపు ఎస్పీ రాజేష్ మీనా
## పోటాపోటీగా పాల్గొని రూ. 82,600లకు దక్కించుకున్న వ్యాపారులు



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు వాహనాలకు సంబంధించిన పాత టైర్లు, బ్యాటరీలు, ఇతర వాహన విడిభాగాల బహిరంగ వేలంపాట మంగళవారం విజయవంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు.. జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డిల పర్యవేక్షణలో జిల్లా సాయుధ దళ పోలీసు కార్యాలయంలో ఈ వేలంపాటను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారు.ఈ వేలంపాటలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వ్యాపారులు, కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా, పోటాపోటీగా బిడ్లు దాఖలు చేశారు. పోలీసుశాఖలో ప్రస్తుతం వినియోగంలో లేని పాత టైర్లు, బ్యాటరీలు, ఇతర వాహన విడిభాగాలను ఓ వ్యాపారి రూ. 82,600ల భారీ మొత్తానికి పాడుకొని సొంతం చేసుకున్నారు. వేలంపాట ప్రక్రియ మొత్తం ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాగిందని అధికారులు వెల్లడించారు. పోలీసుల నిర్వహణ విధానంపై పాల్గొన్న వ్యాపారులు సైతం పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు వాహనాల అధికారి (ఎం.టి.ఓ.), రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తూ ఈ వేలంపాటను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, మగ్దుమ్ బారి, పోలీసు సిబ్బంది మరియు కొనుగోలుదారులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

## అండగా ఉంటామని వాసంశెట్టి హామీ

విశాఖపట్నం,జూన్ 9:విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనలో గాయపడిన వారిని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరామర్శించారు. మంగళవారం)ఉదయం షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులను మంత్రి పరామర్శించి.. వారి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘటన దురదృష్టకరమైనదన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిలో ముగ్గురు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించానని.. మెరుగైన వైద్య చికిత్స అందుతోందని తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు... గాయపడిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు చెప్పారు. కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ఆరోపణలో నిజం లేదని స్పష్టం చేశారు. ప్రమాద ఘటన జరిగినప్పుడు కార్మికులు అవసరమైన సంఖ్యలోనే ఉన్నారని వెల్లడించారు. స్టీల్ ఎ÷–లాంట్‌లో క్రమం తప్పకుండా తనిఖీలు జరిగాయన్నారు. బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ తోటలో అగ్నిప్రమాదం

## రైతుకు భారీ నష్టం
## ప్రభుత్వంఆదుకోవాలని విజ్ఞప్తి



వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో మంగళవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అంకె బాలయ్య అనే రైతుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ (కమలం పండు) తోటలో అగ్నిప్రమాదం సంభవించి పంట పూర్తిగా దెబ్బతింది.బాధిత రైతు బాలయ్య తనకున్న వ్యవసాయ పొలంలో ఎకరాన్నర విస్తీర్ణంలో ఎంతో ఆశతో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేపట్టారు. మంగళవారం తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదానికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు కానీ, తోటలో ఉన్న ఎండిన గడ్డికి ముందుగా మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. క్షణాల వ్యవధిలోనే మంటలు తోటంతా వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కాపునకు వచ్చిన డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు, అమర్చిన పిల్లర్లు, డ్రిప్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ. 10 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన పంట కళ్లముందే బూడిదపాలు కావడంతో రైతు బాలయ్య, ఆయన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. గ్రామస్తులు అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే నష్టం జరిగిపోయింది. చేతికందిన పంట కాస్తా అగ్నిపాలవడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతుతో పాటు తాటిపాముల గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్,జూన్ 9:దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండలానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు. గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయీద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొత్తకోట రైస్ మిల్లులో భారీ అవకతవకలు

- -రూ.2.5 కోట్ల సీఎంఆర్ ధాన్యం పక్కదారి!
- -శ్రీ సాంబశివ ఆగ్రో ఇండస్ట్రీస్‌లో
- -టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు
- -25,426 బస్తాల ధాన్యం మాయం..
- -పంచనామా నిర్వహించిన అధికారులు
- -మిల్లర్‌పై చట్టపరమైన చర్యలకు అదనపు కలెక్టర్‌కు నివేదిక




వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మీరాస్పల్లి గ్రామంలోని శ్రీ సాంబశివ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీ స్థాయిలో కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం పక్కదారి పట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. మంగళవారం రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ బృందం, హైదరాబాద్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా ఈ మిల్లులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.
తనిఖీల సందర్భంగా మిల్లులోని నిల్వలను పరిశీలించిన అధికారులు, రికార్డులకు క్షేత్రస్థాయి నిల్వలకు భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 25,426 బస్తాల సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. బహిరంగ మార్కెట్లో ఈ ధాన్యం విలువ సుమారు రూ. 2.5 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.మరో మిల్లుకు ధాన్యం బదిలీఅవకతవకలు బట్టబయలు కావడంతో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం పంచనామా నిర్వహించారు. మిల్లులో మిగిలి ఉన్న మిగతా ధాన్యం మరింత దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, భద్రతా పరిరక్షణ చర్యల్లో భాగంగా దానిని రాయినిపేటలోని 'ఎంఎస్ ఏకేఆర్ ఇండస్ట్రీస్' యాజమాన్యానికి అప్పగించారు.నివేదిక సిద్ధం.. చర్యలు తప్పవుఈ భారీ అక్రమ రవాణా, అవకతవకలపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మిల్లు యజమానిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు వీలుగా ఈ నివేదికను జిల్లా అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే తదుపరి ఆదేశాల మేరకు సంబంధిత మిల్లర్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# బాసరలో విషాద ఘటన

## గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు
## మైదరాబాద్‌కు చెందిన అన్నదమ్ములుగా గుర్తింపు

నిర్మల్,జూన్ 9: బాసరలో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమావదశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

# ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

## నూకలమర్రి, నమిలిగుండుపల్లి కొనుగోలు కేంద్రాల పరిశీలన



వేములవాడ , జూన్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో):రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల నిర్వాహకులు, రైతులతో మాట్లాడి కొనుగోళ్ల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారో, ఎంత పరిమాణంలో మిల్లులు, గోదాములకు తరలించారో అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీల నిర్వహణ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని టార్పాలిన్ల అందుబాటు, ధాన్యం భద్రతకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని కాంట్రాక్టర్లకు సూచించారు.అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడిపై దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే లాభదాయక పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కొనుగోలు ప్రక్రియను నిరాటంకంగా కొనసాగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

## మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు

భువనగిరి,జూన్ 9: తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు. దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

# దళితుల భూములపై కన్నేస్తే ఊరుకోం

## 49 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమికి రక్షణ కవచం,
## సర్వే పూర్తయ్యాక ఫెన్సింగ్, కబ్జాదారులపై కఠిన చర్యలు,
## సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):దళిత విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించిన ఒక్క గజం భూమిని కూడా కబ్జా చేసేందుకు ఎవరినీ అనుమతించబోమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని గుండ్లపోచంపల్లి శివారులో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి మంత్రి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, 1991లో గుండ్లపోచంపల్లి శివారు సర్వే నంబర్ 509లోని 49 ఎకరాల 20 గుంటల భూమిని దళిత విద్యార్థుల సంక్షేమం, శిక్షణా కార్యక్రమాల కోసం ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించారని తెలిపారు. తెలంగాణకు చెందిన ఎస్సీ విద్యార్థులకు ఉద్యానవన శిక్షణ అందించేందుకు ఉద్దేశించిన ఈ విలువైన భూమిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములను కొందరు ప్రైవేట్ వ్యక్తులు గత ప్రభుత్వ అండదండలతో, ఆర్థిక బలాన్ని ఉపయోగించి అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.
49 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందిన వెంటనే పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. "అన్యాక్రాంతం చేస్తున్న వారిలో ఎంత పెద్దవారు ఉన్నా సహించేది లేదు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని రక్షిస్తాం" అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని వెంటనే సర్వే నిర్వహించాలని, హద్దురాళ్లు, గేట్లు ఏర్పాటు చేసి భౌతిక స్వాధీన స్థితిపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం భూమిని పూర్తిస్థాయిలో ఎస్సీ కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొస్తామని తెలిపారు.
ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా బాధ్యతతోనే తాను ఇక్కడికి వచ్చానని పేర్కొన్న మంత్రి, దళితుల ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదన్నారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ ప్రభావాలకు ప్రభుత్వం భయపడదని, మాటల్లో కాదు చేతల్లో చూపిస్తామని హెచ్చరించారు.
"దళిత విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఈ 49 ఎకరాల 20 గుంటల భూమి సాధారణ ఆస్తి కాదు. దీనిని కాపాడటం సామాజిక బాధ్యత" అని మంత్రి పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీల భూముల విషయంలో ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడానికీ ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. "49 ఎకరాల 20 గుంటల్లో ఒక్క గజం భూమి పోయినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది" అని హెచ్చరించారుఅదే సమయంలో ఆ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రైతుల ప్రయోజనాలను కూడా పరిరక్షిస్తామని తెలిపారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు అవసరమైన దారులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా రైతులను అడ్డుకునేందుకు ప్రయత్నించినా, తమ ప్రభావాన్ని చూపాలని భావించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ అంశంపై రాష్ట్ర రెవెన్యూ మంత్రికి కూడా నివేదిక సమర్పించి భూముల రక్షణకు అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, వీసీ అండ్ ఎండీ హనుమంత్ నాయక్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి బి. శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. శంకర్, మేడ్చల్ ఆర్డీవో శ్యాంప్రసాద్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ, మేడ్చల్ తహసీల్దార్ (ఇన్‌చార్జి) అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మోగిన దళిత క్రిస్టియన్ల హక్కుల గళం!!

- ఎస్సీ హోదా సాధనే ఏకైక లక్ష్యంగా కదలిక
- దేశ రాజధానిలో బీఆర్ఎస్ నేతల కీలక అడుగు
- జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌తో బీఆర్ఎస్ ప్రతినిధుల భావోద్వేగ భేటీ
- వద్దిరాజు రవిచంద్ర, కొప్పుల ఈశ్వర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సమగ్ర నివేదిక



పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 9 (విజన్ ఆంధ్ర) : దశాబ్దాలుగా సామాజిక వివక్షతో నలిగిపోతూ, తమ హక్కుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న దళిత క్రిస్టియన్ల గుండె చప్పుడు నేడు దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో బలంగా ప్రతిధ్వనించింది. సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడి, దళిత సమానత్వాన్ని కోల్పోయి అగాధంలో కొట్టుమిట్టాడుతున్న తమ తోబుట్టువుల బాధను పంచుకుంటూ.. వారికి ఎలాగైనా ఎస్సీ హోదా కల్పించాలనే ఒకే ఒక్క పవిత్ర ఆశయంతో జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం కలవడం భావోద్వేగభరితంగా సాగింది. తరతరాల అణచివేతకు గురైన ఆ పేద బతుకుల్లో వెలుగులు నింపాలనే ఆర్తితో, వారి ప్రధాన డిమాండ్‌ను కళ్ళకు కట్టేలా వివరిస్తూ.. ఈ అంశానికి సంబంధించిన ప్రతి కన్నీటి గాథను, పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్‌కు ప్రతినిధులు ఎంతో ఆవేదనతో అందజేశారు. ఒకవైపు కడు పేదరికం, మరోవైపు హక్కుల నిరాకరణతో అల్లాడుతున్న దళిత క్రిస్టియన్లకు రాజ్యాంగబద్ధమైన న్యాయం జరిగితేనే వారి జీవితాల్లో నిజమైన పండుగ వస్తుందని ఈ బృందం కమిషన్ ముందు తమ వాదనను ఎంతో సెంటిమెంట్‌తో వినిపించింది. ఈ చారిత్రాత్మక హృదయపూర్వక సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ వంటి నాయకులు స్వయంగా పాల్గొని ఆ నిరుపేద వర్గాల ఆశలకు, ఆకాంక్షలకు బలమైన గొంతుకగా నిలిచారు. సుదీర్ఘ కాలంగా న్యాయం కోసం తపిస్తున్న కోట్ల మంది దళిత క్రైస్తవుల కన్నీళ్లను తుడుస్తూ.. ఈ కమిషన్ భేటీ వారి భవిష్యత్తుపై కొత్త ఆశల రేఖలను, ఒక నూతన నమ్మకాన్ని చిగురింపజేసింది.

# ఫార్మర్ రిజిస్ట్రీని వేగవంతం చేయాలి

- నకిలీ విత్తనాలు అమ్మే డీలర్లపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూన్ 09 (విజన్ ఆంధ్ర బ్యూరో) : రైతుల శ్రేయస్సుకు పెస్టిసైడ్స్ డీలర్లు కట్టుబడి ఉండాలని, వ్యవసాయశాఖ అధికారులు ఫార్మర్ రిజిస్ట్రీని వేగవంతం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడీఓసి సమావేశపు మందిరంలో జిల్లాలోని పెస్టిసైడ్ దుకాణాల డీలర్లు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, డీలర్లు, అధికారుల కారణంగా రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా సహించేది లేదన్నారు. ఫెయిల్ అయిన, విడిగా ఉండే, గడువు ముగిసిన విత్తనాలను విక్రయించకూడదన్నారు. ప్రతి పెస్టిసైడ్ దుకాణాల వద్ద సంబంధిత డీలర్లు స్టాక్, ధరల పట్టిక, తదితర వివరాలను విధిగా ప్రదర్శించాలన్నారు. విత్తనాలు, ఎరువులు అమ్మేందుకు కొత్తగా లైసెన్సు తీసుకునేవారు, రెన్యువల్ చేసుకోవాల్సిన డీలర్లు నిబంధనలను పాటించాలన్నారు. యూరియా కొరత, కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగినందున అన్నదాతలు నానో యూరియాపై దృష్టి సారించేలా సహకరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్స్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు పాటించని సంబంధిత దుకాణాల డీలర్ల పై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రీలో జోగులాంబ గద్వాల జిల్లా ప్రస్తుతం 68 శాతంతో రాష్ట్రంలో 28వ స్థానంలో ఉందని, వంద శాతం పూర్తి చేసేందుకు ఏఈవోలు నిబద్ధతతో పనిచేయాలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని ఫార్మర్ రిజిస్ట్రీ వేగవంతం అయ్యేందుకు రెండు రోజులకోసారి తమ పరిధిలోని ఏఈవో లపై పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ అన్నదాతల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. పిఎండిడికేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో రైతులు సాంకేతికతను వినియోగిస్తూ ఆర్థికంగా ఎదిగేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పలువురు ఏఈఓ లతో వారి క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, అదనపు ఎస్పీ శంకర్, ఆత్మ డిప్యూటీ పిడి జగ్గు నాయక్, ఏడిఏ సంగీతలక్ష్మి, ఆయా మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



గద్వాల జూన్ 09 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నేరాల నియంత్రణ చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సి.సి.టి.ఎన్.ఎస్.లో అందుబాటులో ఉన్న అన్ని టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా పారదర్శకత, సమాచార సమన్వయం, సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణ కోసం గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి, అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసుకుని ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కామాంధుడి ఘాతుకం ... బాలికపై లైంగిక దాడి..

- బాలికను మూడంతస్తుల బిల్డింగ్ పైనుంచి తోసేసిన కామాంధుడు గౌస్
- తీవ్ర గాయాలయి ... చావుఅంచున బాలిక

ఖమ్మం జిల్లా బ్యూరో, జూన్ 9 (విజన్ ఆంధ్ర) : కఠిన చట్టాలను ఎన్ని తీసుకు వచ్చినా కామాంధుల కోరల్లో చిన్నారులు బలవుతూనే ఉన్నారు . ఒక చిన్నారిపై లైంగికదాడి చేయడమే కాకుండా, విషయం బయటకు వస్తుందనే ఉద్దేశంతో మూడంతస్తుల బిల్డింగ్ పై నుండి కిందకు పడేసి చంపేందుకు ఒక కామాంధుడు యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . ఖమ్మం జిల్లా కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. 12 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు ఆపై ఆ బాలికను చంపేందుకు యత్నించాడు. ఖమ్మం నగరంలోని ఓఅపార్ట్ మెంట్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న తాత వద్దకు వేసవి సెలవుల కోసం వచ్చిన బాలికపై అదే అపార్ట్ మెంట్ లో నివాసముంటున్న గౌస్ (49) కన్నేసాడు. అదును చూసి ఆడుకుంటున్న బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం బాలిక జరిగిన విషయాన్ని కుటుంబసభ్యులకు వెల్లడిస్తుందేమోనన్న ఆలోచనతో గౌస్ అపార్ట్ మెంట్ పైనుండి బాలికను క్రిందకు పడేసాడు. అందరూ ఆడుకుంటూ క్రింద పడిందని అనుకున్నారు . తీవ్రగాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికను హుటాహుటిన ఆసుపత్రిలో చేర్పించారు కుటుంబసభ్యులు . బిల్డింగ్ పై నుండి పడడంతో బాలిక గాయాలపాలయ్యింది . చేతులు, కాళ్ళు, వెన్నుపూస, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయి. చావు బ్రతుకుల మధ్య పోరాడుతూ రెండు రోజుల చికిత్స అనంతరం బాలిక స్పృహలోకి వచ్చింది . అనంతరం బాలిక చెప్పిన విషయాలతో కుటుంబ సభ్యులు విస్తుపోయారు . అపార్ట్ మెంట్లో ఉన్న అంకుల్ తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తనను పైనుంచి క్రిందకు పడేసాడని కుటుంబసభ్యులతో బాలిక జరిగిన విషయాన్ని చెప్పింది. అనంతరం బాధిత బాలిక కుటుంబసభ్యులు ఘటనపై ఖమ్మం టూటౌన్ పోలీసులకు ఫిర్యాధు చెసారు. ఘటనపై ప్రాథమిక విచారణ జరిపి నిందితుడిపై పోక్సో, అటెంప్ట్ టూ మర్డర్ కింద పోలీసులు కేసు నమోదు చేసారు . ప్రస్తుతం ఓప్రైవేట్ ఆసుపత్రిలో బాధిత బాలికకు చికిత్స కొనసాగుతుంది .

**స్పందించిన మంత్రి పొంగులేటి**

**- బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం.. నిందితుడికి కఠిన శిక్ష తప్పదు**

ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

**- బాధితులకు పూర్తి అండ..**

విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తిశ న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

**-బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి - ఎంపీ వద్దిరాజు**

ఖమ్మం రాపర్తినగర్ లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు . బాలికను లైంగిక వేధింపులకు గురి చేసి భవనంపై నుంచి తోసేసి చంపడానికి కుట్రపన్నిన రాక్షసుడిపై చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు. బాధితురానికి మెరుగైన వైద్య సాయమందించి ప్రాణాలు కాపాడాలని, కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఇటువంటి అమానుష, అమానవీయ ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా రవిచంద్ర సూచించారు.

## నేడు రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

- విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్

కడప, జూన్ 9 (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో నేడు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకర్ జైన్ తెలిపారు కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోనీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు బుధవారం అల్లూరి, పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆకస్మికంగా ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, విద్యుత్ స్తంబాలు, హోర్డింగ్స్ క్రింద నిలబడొద్దని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ, వాటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. మరోవైపు విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 41- 42 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 40- 41 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 42.7 డిగ్రీలు, విజయనగరం జిల్లా దత్తిరాజేరులో 42.4, మన్యం జిల్లా భామినిలో 42.2, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 42, ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా పిఠాపురంలో 41.6, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, విశాఖ జిల్లా అక్కిరెడ్డిపాలెం 41.5 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అసాధ్యం అనడానికి ప్రత్యేక నిదర్శనం.

- నర్సాపురం తుమ్మల వాగు పరిస్థితి.
- పాలకులు పట్టించకపోవడమా?
- అధికారులు స్పందించకపోవడమా?
- అయోమయం లో ప్రజల.



జూలూరుపాడు జూన్ 10 విజన్ ఆంధ్ర జూలూరుపాడు పడమట నర్సాపురం బేతాళ పాడు గ్రామాల మధ్య ఉన్న తుమ్మలవాగు లో వున్నా ప్లాస్టిక్ ఇతరత్ర వ్యర్థ పదార్థాలు దర్శనమిస్తున్న వైనం చూస్తుంటే ఇక పర్యావరణ పరిరక్షణ ఎలా సాధ్య పడుతుంది అని రెండు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఆ చెత్తలో నుండి వచ్చిన దుర్వాసన కు రవాణ సౌకర్యాల వెసులుబాటుకు అవకాశం లేకుండా పోయింది అనే ఆరోపణలు ప్రజల్లో బలంగా కనిపిస్తుంది. ఇదువరకే ఈ కథానాన్ని (విజన్ ఆంధ్ర ) ప్రచురించిన ఫలితం లేకపోయింది సంబంధిత అధికారులు కాని నర్సాపురం గ్రామ పాలకులు ప్రజాప్రతినిధులు స్పందించక పోవడం గమనర్హం పర్యావరణ పరిరక్షణ అవగాహనా కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం రోడ్డు ప్రక్కనే చెత్తను తొలిగించక పోవడం చూస్తే మనకు మనమే వాతావరణ పర్యావరణ ప్లాస్టిక్ నిరోధక వంటి పనులు సాధించలేము అనే భావన ప్రజల్లో బలంగా వుంది అని రెండు గ్రామాల ప్రజల్లో మాటల ద్వారా వారి ఆవేదన వ్యక్తమౌతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ చెత్తాచెదారానికి కారకులైన వారికి అధికారులు హెచ్చరికలు జారీ చేసి చెత్త ను తొలిగించాలి అని ప్రజభిప్రాయాలు వెలువేత్తున్నాయి అని లేని యడల పై అధికారుల దృష్టికి వెళ్ళడానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

## టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అక్తర్ షరీఫ్



హైదరాబాద్, జూన్ 09 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ హైకోర్టు న్యాయవాది, విద్యావేత్త మహమ్మద్ అక్తర్ షరీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 20 ఏళ్లుగా న్యాయవాదిగా సేవలందిస్తున్న అక్తర్ షరీఫ్ నిరుపేదలకు చట్టాలపై అవగాహన కల్పించడం, మానవ హక్కులు, విద్యా పాలన, బాలల రక్షణ తదితర అంశాలపై అనేక సదస్సులు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. టీసీసీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శాంతి, మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఓయూ నుంచి ఎంఏ, బీఎడ్, ఎల్ఎల్‌బీ పట్టాలు, ఆస్ట్రేలియా నుంచి డీఎస్ఎం పట్టా పొందిన ఆయన విద్యా, న్యాయ రంగాల్లో విశేష సేవలకు పలు పురస్కారాలు అందుకున్నట్లు చెప్పారు.

# కరీంనగర్ జిల్లాలో 2.77 లక్షల ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తి



కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో), జూన్ 09,202627 విద్యా సంవత్సరానికి సంబంధించి కరీంనగర్ జిల్లాకు కేటాయించిన 2,77,340 ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని జిల్లాలోని 16 మండలాలకు విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టామని, జిల్లాలోని అన్ని మండలాలకు అవసరమైన పాఠ్యపుస్తకాల సరఫరా ప్రక్రియను శాతం వందకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల విద్యాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తమ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జూన్ 12వ తేదీ నాటికి ప్రతి పాఠశాలలో అన్ని తరగతులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి, విద్యార్థులకు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా పాఠ్యపుస్తకాల స్వీకరణ, నిల్వ, పంపిణీ ప్రక్రియలో ప్రధానోపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎక్కడా కొరత లేదా ఆలస్యం తలెత్తకుండా చూడాలని సూచించారు.ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన అన్ని విద్యా వనరులు అందుబాటులో ఉండేలా విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన టెక్స్ట్‌బుక్స్ జిల్లా మేనేజర్, టెక్స్ట్‌బుక్స్ నోడల్ అధికారి, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు మరియు సిబ్బందిని జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు.

# తెలంగాణ ఆత్మగౌరవ గీతానికి చిరస్మరణీయ నివాళి

- ఘట్కేసర్‌లో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటు,
- స్మృతి వనం పనులను పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన కలంతో ప్రజల్లో రగిలించిన మహాకవి, ప్రజా గాయకుడు, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పక్కన ఏర్పాటు చేయనున్న 'అందెశ్రీ స్మృతి వనం' స్థలాన్ని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీది ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు. తన గీతాలు, రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు అందెశ్రీ సేవలకు గుర్తింపుగా ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఘట్కేసర్‌లో ప్రభుత్వం ఎకరం 22 గుంటల భూమిని ఇందుకోసం కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ఇది కేవలం ఒక ఉద్యానవనం మాత్రమే కాకుండా, తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే స్మారక క్షేత్రంగా రూపుదిద్దుకోనుందని చెప్పారు. అందెశ్రీ జీవిత విశేషాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, సాహిత్య సేవలను భావితరాలకు చేరవేసే విధంగా స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని యువతకు పరిచయం చేసే జ్ఞాపక చిహ్నంగా ఈ ప్రాంగణం నిలవాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ,స్మృతి వనం అభివృద్ధి కోసం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం స్మృతి వనాన్ని నిర్వహణ కోసం హెచ్ఎండీఏకు అప్పగించనున్నట్లు చెప్పారు. స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, ఆయన జీవిత చరిత్రను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల ప్రదర్శన గ్యాలరీ, సాహిత్య వేదిక, పచ్చదనంతో కూడిన ప్రత్యేక ఉద్యానవనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని గీతంగా మలిచిన మహాకవి అందెశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ గౌరవం, తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

## సిద్దిపేట జిల్లాలో కోర్టు కాంప్లెక్స్ డిస్టిక్ కోఆర్డినేషన్ కమిటీప్రధానన్యాయమూర్తి సాయి రామా అధ్యక్షతన నిర్వహించారు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 09 జూన్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలోనీ జిల్లా కోర్టు కాంప్లెక్స్ డిస్టిక్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, వివిధ కోర్ట్ ల జడ్జిలు, పబ్లిక్ ప్రాసిక్యూషన్ లాయర్లు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లాలో సివిల్ మరియు క్రిమినల్ కేసుల పెండింగ్ పైన చర్చించారు. చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న సివిల్ మరియు క్రిమినల్ కేసులు పూర్తి చెయ్యమన్నారు. అలాగే ఈ నెల 20 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసుల పరిష్కార విషయంలో వేగం పెంచి రాష్ట్రంలోనే అత్యధిక కేసులు పరిష్కారం లో ముందు వరసలో ఉండే విదంగా న్యాయ, పోలీస్ అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అందరు అధికారులుసమన్వయంతో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా పని చేయాలని ఆదేశించారు.

# స్మార్ట్ కిచెన్ లతో విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా

- స్మార్ట్ కిచెన్స్ వర్క్ షాపులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- మండల సమాఖ్య సభ్యులే 'సూపర్ మేనేజర్లు'.
- నాణ్యమైన పౌష్టికాహారంలో రాజీ లేదు

కడప,జూన్ 9 :( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి శుభ్రమైన,సురక్షితమైన, పోషక విలువలు కలిగిన వేడివేడి భోజనం అందించడమే స్మార్ట్ కిచెన్ ల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో.స్మార్ట్ కిచెన్ల నిర్వహణపై సంబంధిత స్టేక్ హోల్డర్స్ కు అవగాహన పెంచే ఒక్కరోజు వర్క్ షాపు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటుజేసీ డా.నిధీ మీనా హాజరై పలు కీలక మార్గదర్శకాలను వెల్లడించారు. ప్రభుత్వం ఖరారు చేసిన మెనూనే అమలు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో సమతుల్య పోషకాలు ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక మెనూను రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు వంటి పోషకాహార పదార్థాలు తప్పనిసరిగా ఉండేలా వారాంత మెనూ సిద్ధం చేసినట్లు చెప్పారు.ప్రతి స్మార్ట్ కిచెన్‌లో మెనూ బోర్డును ప్రదర్శించి, అందులో ఎలాంటి మార్పులు చేయకుండా కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. పరిశుభ్రతే విజయానికి మూలం. పిల్లల ఆరోగ్యం,ఎదుగుదల, విద్యా ప్రగతికి పౌష్టికాహారం అత్యంత అవసరమని పేర్కొంటూ,స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో నాణ్యత, పరిశుభ్రత,సమయపాలన విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. స్మార్ట్ కిచెన్లలో పనిచేసే వంట సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు.




వంట సమయంలో టోపీ, గ్లౌజులు, ఆప్రాన్ ధరించడం, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం వంటి నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు లేదా ఇతర అంటువ్యాధులతో బాధపడుతున్న వారు వంటశాలలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు.వంటశాలలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, నేలను తరచుగా శుభ్రపరచాలని,పాత్రలను వేడినీటితో కడగాలని ఆదేశించారు.పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమం కావడంతో పరిశుభ్రత విషయంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పోషక విలువలు తగ్గకుండా ఆధునిక వంట విధానాలు. కూరగాయలను శుభ్రపరిచిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని,స్టీమ్ కుకింగ్ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఎక్కువసేపు ఉడికించడం వల్ల పోషక విలువలు తగ్గిపోతాయని, అందువల్ల శాస్త్రీయ పద్ధతుల్లో వంట ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.వండిన ఆహారాన్ని నిర్ణీత సమయానికే విద్యార్థులకు అందించాలని, నిల్వ ఉంచిన లేదా మళ్లీ వేడి చేసిన ఆహారాన్ని వడ్డించరాదని స్పష్టం చేశారు. మండల సమాఖ్య సభ్యులదే పూర్తి బాధ్యత. ప్రతి మండలంలోని స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను మహిళా మండల సమాఖ్య సభ్యులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.వారే 'సూపర్ మేనేజర్లు'గా వ్యవహరిస్తూ సరుకుల కొనుగోలు,నాణ్యత పరిశీలన, నిల్వ, వంట, పంపిణీ, పరిశుభ్రత, ఫీడ్‌బ్యాక్ సేకరణ,రికార్డుల నిర్వహణ వంటి అన్ని అంశాలను పర్యవేక్షించ నున్నారని చెప్పారు. రోజువారీ స్టాక్ రిజిస్టర్, వంట రిజిస్టర్,హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల రిజిస్టర్ నిర్వహణ లో నిర్లక్ష్యం ఉండరాదని, ఏ చిన్న లోపం జరిగినా బాధ్యత సంబంధిత సమాఖ్య సభ్యులదేనని స్పష్టం చేశారు. స్మార్ట్ కిచెన్ అనేది కేవలం వంటశాల కాదని,అది విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రగతి, భవిష్యత్తుకు బలమైన పునాది అని కలెక్టర్ అన్నారు. నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పాఠశాల హాజరు, అభ్యాస సామర్థ్యం కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. కిచెన్ మేనేజర్లు, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్లకు ప్రత్యేక బాధ్యతలు. ప్రతి స్మార్ట్ కిచెన్ లో ఒక కిచెన్ మేనేజర్‌తో పాటు ఒకటి లేదా రెండు స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్ మేనేజర్లు పనిచేస్తారని కలెక్టర్ వివరించారు. కిచెన్ మేనేజర్ వంట,నాణ్యత, పరిశుభ్రత అంశాలను పర్యవేక్షిస్తే, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్లు హాట్ బాక్సుల ద్వారా పాఠశాలలకు వేడివేడి భోజనం సమయానికి చేరేలా చూస్తారని తెలిపారు. ఈ బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహించేందుకు హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణులు, పోషకాహార నిపుణులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ.. స్మార్ట్ కిచెన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు బలమైన మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత ఎంఈఓలతో పాటు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు కిచెన్లను తరచూ తనిఖీ చేస్తూ నాణ్యత ప్రమాణాలు అమలవుతున్నాయో లేదో పరిశీలించనున్నారని చెప్పారు.ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, సరుకుల నిల్వ, వంట విధానాలు, పాఠశాలలకు భోజన పంపిణీ వంటి అంశాలపై ప్రత్యేక నివేదికలు సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్. స్మార్ట్ కిచెన్ల నిర్వహణను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కిచెన్ల నుంచి వచ్చే సమాచారం, ఫిర్యాదులు, సూచనలను వెంటనే స్వీకరించి స్పందించే విధంగా వ్యవస్థ రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి కిచెన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా వంట ప్రక్రియ, పరిశుభ్రత,ఆహార పంపిణీ తదితర అంశాలను జిల్లా కేంద్రం నుంచే పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.తల్లిదండ్రులకు ప్రత్యేక యాప్ ద్వారా ప్రతిరోజూ మెనూ, ఫొటోలు, వీడియోలు పంపించి పూర్తి పారదర్శకతను తీసుకురానున్నట్లు చెప్పారు. స్మార్ట్ కిచెన్లను దేశానికే ఆదర్శంగా నిర్వహించాలి. స్మార్ట్ కిచెన్ వ్యవస్థను రాష్ట్రానికే కాకుండా దేశానికీ ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. అధికారులు,మండల సమాఖ్య సభ్యులు,కిచెన్ సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి కడప జిల్లాను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రతిష్ఠాత్మక ప్రధానమంత్రి అవార్డు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో మరింత విశ్వాసం పెంచే విధంగా ఈ కార్యక్రమాన్నిఆదర్శవంతంగా అమలు చేయాలని అన్ని శాఖల అధికారులు, మండల సమాఖ్య సభ్యులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా,స్టెప్ సీఈవో, స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డీఈవో శంషుద్దీన్, ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మీ, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్ ఎస్ఈలు ఏడుకొండలు, మద్దయ్య, ఐసీడీఎస్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, అన్ని మండలాల ఎంఈఓలు, మండల సమాఖ్య అధ్యక్షులు,కిచెన్ మేనేజర్లు, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్లు పాల్గొన్నారు.

## గోదాములు, మిల్లుల వద్ద అన్‌లోడ్ చేసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



శ్రీరంగాపురం జూన్ 09 (విజన్ ఆంధ్ర ): శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరిధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉంచకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాలని పౌర సరఫరాల అధికారికి సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జూన్ 09( విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లలో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 లక్షలతో సీడీ వర్కులకు భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చొడ, జూన్ 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా వార్డులు 5,6,7 లలో సీడీఎఫ్ వర్కుల కు రూ. 50 లక్షలతో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వార్డులతో పాటు మండల కేంద్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, వార్డు మెంబర్లు సాబీర్, సాజిద్, సమీఉల్లా, నాయకులు పాండు, గాడ్గే సుభాష్, మహేందర్ రెడ్డి, ప్రవీణ్, మహేష్, నాగోరావ్, రాథోడ్ రమేష్, ప్రవీణ్, సాబీర్, సచిన్, విష్ణు, ఆనంద్ తదితరులు ఉన్నారు

## రూ.1 కోటితో ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ కాలేజీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చొడ, జూన్ 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ పాఠశాల లో రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, విద్యార్థు లకు మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. కాలేజీ ఆవరణలో సరైన రహదారి సౌకర్యం లేక విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలంటే వారికి అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, విద్యా సంస్థల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో...ఇచ్చోడ సర్పంచ్ కొడప జలై జాకు, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్,అధ్యాపకులు, బి.ఆర్.ఎస్.నాయకులు పాండు, గాడ్గే సుభాష్, సాబీర్, సమీఉల్లా, మహేందర్ రెడ్డి, రాథోడ్ ప్రవీణ్, మహేష్, నాగోరవ్, సర్పంచ్ ప్రవీణ్, సర్పంచ్ రాథోడ్ రమేష్, సాబీర్, సచిన్, విష్ణు, మహేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## ఎస్.ఐ.ఆర్- 2002 ఓటర్ల మ్యాపింగ్‌ను విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 09, (విజన్ ఆంధ్ర) ఓటర్ల మ్యాపింగ్‌లో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో తన ఓటును ఎస్.ఐ.ఆర 2002 ఎలక్టోరల్ రోల్‌కు బీఎల్ఓ, ఎంఆర్ఓల సమక్షంలో ఆయన విజయవంతంగా మ్యాపింగ్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత 2002 నాటి ఎస్.ఐ.ఆర సమయానికి తనకు ఓటు లేనందున, అప్పట్లో బీహార్‌లో ఉన్న తన తండ్రి గారి ఓటు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ voters.eci.gov.in లోని 'సెర్చ్ బై ఇలెక్టర్ నేమ్' ద్వారా కేవలం ఐదు ప్రాథమిక వివరాలు నమోదు చేసి సులభంగా సేకరించానని, అనంతరం బీఎల్ఓ యాప్‌లో మ్యాపింగ్ పూర్తి చేశానని వివరించారు. ఇది అత్యంత సరళమైన ప్రక్రియ అని, ఒకవేళ తెలంగాణ పరిధిలోనే పాత ఓటు ఉండి ఉంటే ceo.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా పాత ఎస్.ఐ.ఆర 2002 వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ టౌన్, మావల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియకు జూన్ 24 వరకు గడువు ఉందని, ఆ తర్వాత జూన్ 25 నుండి బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇచ్చే ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు. కాబట్టి, కాలపరిమితి గల ఈ ముఖ్యమైన ఓటర్ల మ్యాపింగ్‌లో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ యజ్వేందర్, బిఎల్ఓ నివేదిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ డిసిసి బ్యాంక్ ఆర్థిక స్థితిగతులపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 09, (విజన్ ఆంధ్ర) సహకార రంగంలో బ్యాంకును మరింత లాభాల బాటలో ముందుకు తీసుకెళ్లాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, పర్సన్ ఇన్చార్జ్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కు సంబందించిన డీఎల్ఎంఆర్సీ, డీఎల్ఈసీ సమావేశాలు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా లో డిసిసి బ్యాంకు యొక్క ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను, ప్రగతిని నిశితంగా సమీక్షించారు. బ్యాంకు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి, రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన పలు కీలక నిర్ణయాలపై చర్చించారు. సహకార రంగంలో బ్యాంకును మరింత లాభాల బాటలో ముందుకు తీసుకువెళ్లడానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా చేర్చడానికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిఈఓ సిహెచ్. రవి, నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రావూఫ్, ఆదిలాబాద్ & నిర్మల్ జిల్లాల సహకార అధికారి ఎం. సత్యనారాయణ, మంచిర్యాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవీందర్, డీజీఎంలు టి. వెంకటేశ్వర స్వామి, జి. భీమేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

-కలెక్టర్, డీఈవోలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 09 (విజన్ ఆంధ్ర ): హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరాలలో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో బాగంగా వారి పిల్లల చదువులకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 80 శాతం



మంది జర్నలిస్టులు వేతనాలు సరిగా లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నారని,ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026–27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి



జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ను కలిసి వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో–కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, పి. సంతోష్ కుమార్, అడ్వయిజర్ గోవింద్ నాయక్, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులున్నారు. అనంతరం వారు హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈఓ) యాదయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# నేడు ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ పర్యటన

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్ 09, (విజన్ ఆంధ్ర) బుధవారం మొట్టమొదటిసారిగా ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ , పర్యటన వివరాలు.



ఉదయం 9:30 గంటలకు జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశం. 11:30 గంటల వరకు.

11:30 గంటలకు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ ఎం టి సెక్షన్ లో నూతనంగా హైడ్రాలిక్స్ ప్రారంభం.

11:40 గంటలకు చిల్డ్రన్ పార్క్ ప్రారంభం, పోలీసు ఫ్యామిలీ క్వార్టర్స్.

11:45 గంటలకు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ప్రారంభం, డిపిఓ కార్యాలయం ఎదురుగా.

12 గంటలకు కలెక్టర్ చౌరస్తా నందు ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం.

12:05 గంటలకు గుడిహత్నూర్ మండలం తోషం గ్రామం కి బయల్దేరి, ప్రజా పాలనలో భాగంగా నిర్వహించే గ్రామసభ లో పాల్గొననున్నారు.

1. తోషం గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం.
2. యువతకు హెల్మెట్స్, వాలీబాల్ కిట్లు పంపిణీ.
3. డ్రైవింగ్ లైసెన్స్ మేళా లో యువతకి లర్నింగ్ లైసెన్స్ అందజేత.
4. రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లా విపత్తు నిర్వహణ కు సంబంధించిన నూతన పరికరాల అందజేత.
5. మహిళలకు ముగ్గుల పోటీలు.
6. ప్రజలకు కంటి వైద్య పరీక్షలు, కంటి అద్దాల అందజేత.
7. ప్రమాదాలు జరిగిన సందర్భంలో అత్యవసర పరిస్థితుల్లో జరిపే సిపిఆర్ పై శిక్షణ.
8. ఆటో డ్రైవర్లకు ప్రథమ చికిత్స కిట్స్ అందజేత.

మధ్యాహ్నం 1:10 గంటలకు తిరిగి ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ మీడియా సమావేశం రాష్ట్ర డిజిపి గారిది.

1:30 గంటలకు స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు మీడియా సమావేశం.

# మంథనిలో అరాచక రాజ్యం!!

- రాజ్యాంగం ఖూనీ...పోలీసుల వేధింపులు
- జైళ్లు సరిపోవు.. జైల్ భరోకు సిద్ధం
- మిగిలింది రెండున్నర ఏండ్లే.. గుర్తుంచుకోండి
- ఖాకీల ముసుగులో కాంగ్రెస్ ఏజెంట్లుగా మారొద్దు
- బండి రాజు ఆత్మహత్య వెనుక అసలు ద్రోహి ఎవరు?
- మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 9 (విజన్ ఆంధ్ర) : మంథని గడ్డపై పదేండ్లపాటు ప్రశాంతంగా వెల్లివిరిసిన నవ్వులను చిదిమేస్తూ, నేడు అల్లకల్లోలం సృష్టిస్తున్న అరాచక పాలనపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉక్రోషంతో నినదించారు. "మూడు ఓట్ల దుద్దిళ్ల శ్రీధర్ అధికార దాహానికి అమాయక గుండెలు బలవుతుంటే, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని ఇక్కడ పోలీసుల అండతో దుద్దిళ్ల నియంతృత్వ రాజ్యాంగం నడుస్తోంది" అని ఆయన రామగుండం సీపీ కార్యాలయం సాక్షిగా ఆవేదన వ్యక్తం చేశారు. కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను అర్ధరాత్రి వేళ దొంగలా అక్రమంగా అరెస్ట్ చేయడంపై మండిపడుతూ, ఆత్మహత్య చేసుకున్న బండి రాజు మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుడిని కాపాడటానికే ఈ కుట్రలని ఆరోపణల బట్టబయలు చేశారు. బాధిత కుటుంబానికి అందాల్సిన 25 లక్షల



న్యాయాన్ని తొక్కిపెట్టి, గౌడ్స్, కాపు వర్గాల మధ్య తగువులు పెట్టి హైదరాబాద్‌లో చలికాచుకుంటున్న శ్రీధర్ నైజాన్ని, ఆయనకు వత్తాసు పలుకుతున్న ఖాకీల తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. "పూదరి అరెస్ట్ చెల్లదని న్యాయదేవత రెండోసారి మొట్టికాయలు వేసినా పోలీసులకు సిగ్గు రాలేదు అని, రాహుల్ గాంధీ చేతిలో పట్టుకున్న రాజ్యాంగ బుక్కుకు మంథనిలో జరుగుతున్న ఈ దౌర్జన్యం కనిపిస్తలేదా?" అని ప్రశ్నిస్తూ, నాడు తాము పోలీసులతో కలిసి ప్రజాసేవ చేస్తే నేడు అదే పోలీసులు తమను అంతం చేయడానికి చూస్తున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. ఘాటుగా స్పందిస్తూ హాట్ కామెంట్స్ చేశారు. తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇంకా మిగిలింది కేవలం రెండున్నర ఏండ్ల అధికారమేనని, ఆ తర్వాత ఇదే రోడ్డుపై మీ వాళ్లు ఏడ్చే రోజులు వస్తాయని హెచ్చరిస్తూ, "మమ్మల్ని అణచాలని చూస్తే జైలుభరోకు సిద్ధం, మీ జైళ్లు కూడా మా జనంతో నిండిపోతాయి కానీ మా పోరాటం ఆగదు" అని పుట్ట మధూకర్ గర్జించారు.

# ఏఐటీయూసీ రెండు కళ్ల విధానం వీడాలి!!

- ఐక్య పోరాటాలను దెబ్బతీస్తున్న గుర్తింపు సంఘం
- ఇతర సంఘాలను కలపకుండా ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం వెనుక మతలబు ఏంటి?
- వర్షాకాలంలో సమ్మె అంటే యాజమాన్యానికి లబ్ధి చేకూర్చడమే
- ఏఐటీయూసీ దిగిరాకపోతే సిఐటియు ఆధ్వర్యంలోనే 'నిరవధిక సమ్మె'కు సై
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 9 (విజన్ ఆంధ్ర) : సింగరేణిలో ఐక్య పోరాటాలను దెబ్బతీస్తూ ఏఐటీయూసీ అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరిఖని శ్రామిక భవన్లో జరిగిన బ్రాంచ్ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిన్నటి వరకు




అందరినీ కలుపుకొని జేఏసీగా యాజమాన్యంపై పోరాడుతామని చెప్పిన ఏఐటీయూసీ, నేడు ఇతర సంఘాలను ఆహ్వానించకుండా ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏంటని డిమాండ్ చేశారు. కార్మికుల వద్ద పోరాడుతున్నట్లు నటిస్తూ, యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించే 'రెండు కళ్ల విధానాన్ని' ఏఐటీయూసీ తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. గుర్తింపు సంఘంగా గెలిచి రెండేళ్లవుతున్నా మెడికల్ బోర్డు, సొంతింటి కల, ఐటీ మాఫీ, వేజ్ బోర్డు ఒప్పందాలు, ప్రమోషన్ల వంటి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమై, కార్మికుల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకే ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వందేళ్ల చరిత్ర గల ఏఐటీయూసీకి గతంలో ఆర్టీసీ తరహాలో అన్ని సంఘాలు కలిసికట్టుగా పోరాడితేనే విజయాలు దక్కాయన్న కనీస సత్యం తెలియదా అని ప్రశ్నించారు. ఎండాకాలంలో చేయాల్సిన సమ్మెను వదిలేసి, ఉత్పత్తిపై పెద్దగా ప్రభావం చూపని వర్షాకాలంలో సమ్మె నోటీసు ఇవ్వడం యాజమాన్యానికి లబ్ధి చేకూర్చడానికేనని కార్మికులు గ్రహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఏఐటీయూసీ తన వైఖరి మార్చుకొని అన్ని సంఘాలతో కలిసి జేఏసీ ద్వారా ఐక్య పోరాటానికి రాకపోతే, సిఐటియు ఆధ్వర్యంలోనే మిగిలిన కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని రాజారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు వంగల శివరామిరెడ్డి, మెండె శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, అనబోయిన శంకర్, జి.జనార్దన్ రెడ్డి, కొమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "పర్యాటక రంగానికి కొత్త ఊపు.. కిన్నెరసాని అభివృద్ధికి మరో మైలురాయి!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సమీపంలోని కిన్నెరసాని అభయారణ్యం పర్యాటక రంగంలో మరో ముందడుగు వేసింది.**



పాల్వంచ ప్రతినిధి జూన్ 9(విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సమీపంలోని కిన్నెరసాని అభయారణ్యం పర్యాటక రంగంలో మరో ముందడుగు వేసింది. ప్రకృతి సోయగాలకు నిలయమైన కిన్నెరసాని రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక సఫారీ వాహనాలు కిన్నెరసానికి చేరుకున్నాయి. రాష్ట్ర స్థాయి వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ వాహనాలను ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ సఫారీ సేవలు కిన్నెరసాని పర్యాటక రంగానికి కొత్త ఊపు నివ్వడమే కాకుండా, భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాదులు వేయనున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.



సైలెంట్‌గా 'సంబరాల ఏటిగట్టు' షూటింగ్ పూర్తి చేస్తున్న సాయి ధరమ్ తేజ్..

ప్రకృతి అందాలు, దట్టమైన అటవీ సంపద, అరుదైన వన్యప్రాణులు, విభిన్న జాతుల పక్షులతో ప్రత్యేక గుర్తింపు పొందిన కిన్నెరసాని అభయారణ్యం ఇప్పటికే ప్రకృతి ప్రేమికులకు ఆకర్షణీయ కేంద్రంగా నిలిచింది. ఇప్పుడు కొత్తగా అందుబాటులోకి వస్తున్న సఫారీ వాహనాల ద్వారా పర్యాటకులు అడవి అందాలను మరింత చేరువగా, మరింత సురక్షితంగా ఆస్వాదించే అవకాశం పొందనున్నారు. దీంతో కిన్నెరసాని పర్యాటక ప్రాధాన్యత మరింత పెరగనుంది. గత కొంతకాలంగా కిన్నెరసాని ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ట్రెక్కింగ్ మార్గాల అభివృద్ధి, బటర్‌ఫ్లై పార్క్ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, ఫీడ్ స్టోరేజ్ షెడ్ నిర్మాణం, సందర్శకుల కోసం మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు కార్యక్రమాలు చేపట్టారు.

# ఎరువుల స్టాక్ పాయింట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి

## -కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, జూన్ 09 :(విజన్ ఆంధ్ర )ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీ జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా క్రాప్ బుకింగ్ కలిగి ఉన్న రైతులకే పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా నిర్ణీత పరిమాణంలో బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలోని భూములను ప్రభుత్వం భూసేకరణ జరిపి నష్టపరిహారం చెల్లించినందున, అలాంటి భూములలో పంటలు సాగు చేసే వారికి క్రాప్ బుకింగ్ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పంట భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. కాగా, ఆయా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తిస్తూ, త్వరితగతిన కేటాయించాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడ కూడా స్థలం అందుబాటులో లేనందున నిధులు వెనక్కి మళ్ళిపోకుండా చొరవ చూపాలని అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్) అమలుకు సంబంధించి బీ.ఎల్.ఓలు, బీ.ఎల్.ఏలకు ఆయా విడతలలో అందించనున్న శిక్షణ కార్యక్రమాలలో సహాయ ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రీ-మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ జన గణన ప్రక్రియ పక్కాగా జరిగేలా నిశిత పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఆయా మండలాల తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# గుడిసె లేని గ్రామ పంచాయతీగా ముక్రా (కే)ను తీర్చిదిద్దుకుందాం

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



ఇచ్చోడ , జూన్ 09, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని.. ముక్రా (కే) సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి వచ్చిన ఆడే గజేందర్‌కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం గ్రామాన్ని సందర్శించి గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై గ్రామస్తులతో సమావేశమయ్యారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన ఆడే గజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమైన ఆడే గజేందర్ గ్రామంలో ఉన్న పలు సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముక్రా (కే) గ్రామాన్ని గుడిసెలు లేని గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముక్రా కే సర్పంచ్ గైక్వాడ్ జైపాల్, ఉప సర్పంచ్ పవర్ బాలాజీ,ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్ళెం నారాయణ రెడ్డి, నాయకులు కోటేశ్వర్, బోథ్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా,మాజీ ఎంపీటీసీ జాహిద్, పలు గ్రామాల సర్పంచ్ ,ఉప సర్పంచ్ లు ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం తమ మొబైల్ ఫోన్‌లో దామిని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల జూన్ 09 (విజన్ ఆంధ్ర బ్యూరో) : పిడుగుల ప్రమాదాలపై ముందస్తు హెచ్చరికలు అందించే దామిని లైట్నింగ్ అలర్ట్ యాప్‌ను ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. వర్షాకాలంలో పిడుగుల కారణంగా సంభవించే ప్రమాదాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ రూపొందించిన దామిని లైట్నింగ్ అలర్ట్ మొబైల్ యాప్‌ను ప్రజలందరూ డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోరారు. పిడుగులు పడే అవకాశాన్ని జీపీఎస్ ఆధారంగా ముందుగానే గుర్తించి హెచ్చరికలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించడంలో ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్‌లో https://play.google.com/store/apps/details?idRcom.lightening.app.damini దామిని : లైట్నింగ్ అలెర్ట్ పేరుతో ఈ యాప్ ఉచితంగా అందుబాటులో ఉందని తెలిపారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మొబైల్ నంబర్,చిరునామా తదితర వివరాలతో నమోదు చేసుకుని జీపీఎస్ లొకేషన్‌కు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం వినియోగదరుడు ఉన్న ప్రాంతం చుట్టూ సుమారు 20 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల పరిస్థితిని యాప్ పర్యవేక్షిస్తూ అవసరమైన హెచ్చరికలను అందిస్తుందని వివరించారు. పిడుగుల ప్రమాద స్థాయిని గుర్తించేందుకు యాప్‌లో రంగుల ఆధారిత హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. మీ ప్రాంతంలో సుమారు 7 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే ఎరుపు రంగు, 10 నుంచి 15 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే పసుపు రంగు, 18 నుంచి 25 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే నీలం రంగు ద్వారా యాప్ ముందస్తు హెచ్చరికలు తెలియజేస్తుందని తెలిపారు. ఈ అలర్ట్‌లను గమనించి ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లి పిడుగుల ప్రమాదాల నుంచి తమను తాము రక్షించుకోవచ్చని అన్నారు. చదువుకోలేని వారు కూడా అలర్ట్ సౌండ్ ద్వారా ప్రమాదాన్ని సులభంగా గుర్తించగలరని,పిడుగుల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా యాప్ మార్గనిర్దేశం చేస్తుందని వివరించారు. పిడుగులు సంభవించే సమయంలో చెట్ల కింద,విద్యుత్ స్తంభాల సమీపంలో లేదా బహిరంగ మైదానాల్లో ఉండకుండా వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రజల ప్రాణ రక్షణలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ ప్రతి కుటుంబం తమ మొబైల్ ఫోన్‌లో దామిని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, గ్రామాలు,పాఠశాలలు,కళాశాలలు,రైతు వేదికలు, ప్రజా సంస్థల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందాలి

**- విద్యార్థులందరికీ నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,జూన్ 09,(విజన్ ఆంధ్ర); ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ కార్పొరేట్ స్థాయి విద్యను అందించడంతోపాటు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ దాదాపు పూర్తయిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పాఠశాలలు, వసతి గృహాలు, వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున, వసతి గృహాల్లో నిల్వ ఉన్న ఆహార పదార్థాల గడువు తేదీలను పరిశీలించి, నాసిరకం లేదా గడువు ముగిసిన సరుకులు వినియోగించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన భోజనాన్ని అందించడంలో మెస్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ భోజన ప్రమాణాలు, ఆహార పదార్థాల నాణ్యతను మెస్ కమిటీ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. స్టోర్ రూమ్‌లలో కూరగాయలు, ఇతర వస్తువులను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, తప్పనిసరిగా మాస్కులు, ఏప్రాన్‌లు, తల టోపీలు ధరించాలని ఆదేశించారు. వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతో పాటు వంటశాలల్లో మిగిలిన ఆహారం, చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు వసతి గృహాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, ఎంఈఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తేదారుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి..

**- ఈ నెల 18 న చలో హైదరాబాద్...**

**- బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సత్యమూర్తి**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 09,(విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వానికి చెందిన వివిధ నిర్మాణా పనులకు సంబందించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని బిల్డర్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిరాజ్ ఉర్ రహమాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలను సీనియార్టీ ప్రకారం ప్రభుత్వం చెల్లించాలని ముందుగా పనులు పూర్తి చేసి సంవత్సరాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. గతంలో కాంట్రాక్టర్ల సంఘం పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రం అందించినప్పటికీ మా అభిప్రాయాలను తగిన విధంగా పరిగణలోకి తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన నిధుల చెల్లింపులు ఆలస్యం కారణంగా అనేకమంది కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పలువురు ఆత్మహత్యలకు పాల్పడగా మరికొందరు గుండెపోటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు మాత్రమే కాకుండా కాంట్రాక్టర్ పనులపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది ఉద్యోగులు, ఇంజనీర్లు, సూపర్వైజర్లు, అకౌంటెంట్లు, యంత్రాల ఆపరేటర్లు, డ్రైవర్లు, కార్మికులు మరియు నిర్మాణ సామాగ్రి సరఫరాదారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిర్మాణరంగంపై ఆధారపడిన కాంట్రాక్టర్లు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అన్నారు. కాంట్రాక్టర్ల హక్కులను కాపాడేందుకు వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించేందుకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టర్లకు పిలుపునిస్తూ ఈనెల 18న చలో హైదరాబాద్ నిర్వహించే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమం లో భాగస్వాములమని అన్నారు. ప్రభుత్వం చేపట్టినటువంటి రోడ్లు, భవనాలు, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంట్రాక్టర్లు విశేషంగా దోహదపడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఆదుకొని పెండింగ్ బిల్లులను క్రమసంఖ్య ప్రకారం విడుదల చేసి నిర్మాణ రంగాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర చైర్మన్ బి సుగుణాకర్ రావు, మాజీ స్టేట్ చైర్మన్ కటుకూరి దేవేందర్ రెడ్డి, స్టేట్ చైర్మన్ యు.సురేందర్, స్టేట్ అడ్వైజర్ కే. ప్రభాకర్ రెడ్డి, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, జనగామ చైర్మన్ లు రామారావు, రవీందర్రావు, మనోజ్, జితేందర్రావు, వంశీకృష్ణ, వివిధ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి స్టాక్ పాయింట్ లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ

**- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా బుకింగ్ యాప్ ద్వారా ప్రణాళికాబద్ధంగా పంపిణీ**

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**

**- ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలు తనిఖీ**

**- నానో యూరియా వినియోగాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించండి**

**- రైతులకు అవగాహన కల్పించిన జిల్లా పాలనాధికారి**



నిజామాబాద్, జూన్ 09 :(విజన్ ఆంధ్ర )జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట్, ఎడపల్లి లో గల ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపి, యాప్ వల్ల సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు హితవు పలికారు. అయితే రైతులను నానో యూరియా కొనాలని బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, డీలర్ల లైసెన్సులు రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. జిల్లా రైతుల అవసరాలకు సరిపడా ప్రస్తుతం 0.27 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడ కూడా కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు నిల్వలను చేరవేస్తున్నామని తెలిపారు. పలు సొసైటీలు డిఫాల్ట్ లో ఉండగా, వాటి పరిధిలోని రైతులకు సైతం ఇబ్బందులు తలెత్తకూడదని, స్థానికంగానే వారికి ఎరువులు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో డీ.సీ.ఎం.ఎస్ ద్వారా ఎరువుల పంపిణీ జరిపిస్తున్నామని అన్నారు. ఒకింత ముందుగానే పంటలు విత్తుకునే బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని, తదుపరి నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాలలో కూడా పక్కాగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకున్నామని, స్టాక్ పాయింట్లకు ఎరువుల నిల్వలు చేరవేశామని కలెక్టర్ వివరించారు. మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించకుండా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దత్తాద్రి, జానకంపేట్ సర్పంచ్ అనురాధ, సొసైటీ చైర్మన్ నరేందర్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాల భూ సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలి


**నెట్టెంపాడు భూ సేకరణ 45 రోజుల్లోగా పూర్తవ్వాలి సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్, కలెక్టర్**



గద్వాల జూన్ 09 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీల పరిధిలో సేకరించాల్సిన 534 ఎకరాలలో ఎలాంటి ఇబ్బందులు లేని భూ సేకరణ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల మేరకు 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్(రిహాబిలిటేషన్, రీ సెటిల్మెంట్) కమిషనర్ శివకుమార్ నాయుడు అన్నారు. జిల్లాలోని నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు అవసరమైన భూ సేకరణ పై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టులపై సమీక్ష చేసేందుకు ఇటీవల పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి గద్వాల జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై మాట్లాడారన్నారు. ఆయా ప్రాజెక్టుల పరిధిలో భూ సేకరణ ఆలస్యం కావడంపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారని, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించి ముందుకెళ్లాల్సిందిగా ఆదేశించారన్నారు. గట్టు ఎత్తిపోతల పథకంకు సంబంధించి 462 ఎకరాలను, ఆర్డీఎస్ పరిధిలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగంగా ఫేజ్2 కింద నిర్మిస్తున్న మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు 567 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభమై చాలా ఏళ్లు కావడంతో భూసేకరణ విషయంలో దీనికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ముందుకెళ్లాలన్నారు. నెట్టెంపాడు పరిధిలో మొత్తం 534 ఎకరాల్లో కోర్టు కేసులు, ఇతర సమస్యలు లేని సుమారు 220 ఎకరాలకు ఈనెల 15వ తేదీలోగా ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. ఆయా ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ పూర్తయితేనే ఎత్తిపోతల పథకాల పనులను సకాలంలో పూర్తిచేసి సంబంధిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు వీలుంటుందన్నారు. జిల్లాలోని వివిధ రిజర్వాయర్లలో ముంపుకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలలో ఆవాసం కల్పించినందున అక్కడ వారికి కల్పిస్తున్న కనీస మౌలిక వసతులలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా పథకాలకు సంబంధించి వివిధ మండలాల పరిధిలో సంబంధిత గ్రామాల్లో సేకరించాల్సిన భూ సేకరణ పై అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూ సేకరణ విషయంలో ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే ప్రభుత్వ అవసరాలు, ప్రాజెక్టుల ఆవశ్యకతను గురించి వారికి వివరించి ఒప్పించాలన్నారు. రెవిన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇరిగేషన్ శాఖ సిఈ రహీముద్దీన్, సర్వే ఏడి నూకరాజు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, వివిధ మండలాల తహసిల్దార్లు, నీటి పారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలనే అందించాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,జూన్ 09,(విజన్ ఆంధ్ర); రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని బాలకిషన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు విత్తనాల స్టాక్, క్రయ విక్రయాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. రిజిస్టర్ లలోని వివరాలను ఆన్లైన్ వివరాలతో సరిపోల్చారు. క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులన్నీ పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో తేడాలు ఉండరాదన్నారు. పలు కంపెనీల విత్తనాల లేబుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని అన్నారు. రైతుల నుంచి విత్తనాలు, ఎరువులకు నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ఎరువులు విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, నకిలీవి అమ్మినా, అధిక ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకుముందు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అందివ్వాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ సంతోష్, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు అంటే అంత అలుసా..!

- ఆర్టీసీ బస్సుల్లో అడగడుగునా అవమానాలు ఎదుర్కొంటున్న పాత్రికేయులు..!
- ఏసి బస్సుల్లో ఎక్కడానికి అర్హులు కాదా..?
- ఏదో ఒక కారణం చూపి, వారి ఇంటి సొత్తులా జర్నలిస్టులను కిందికి దింపివేస్తున్న డ్రైవర్ కండక్టర్లు..
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఆర్టీసీ ఉన్నతాధికారులు..!




*ఆర్టీసీ బస్సుల్లో పాత్రికేయులకు (జర్నలిస్టులకు) ఎదురవుతున్న అవమానాలు, కండక్టర్ల దురుసు ప్రవర్తన అత్యంత విచారకరం. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల గొంతుకగా నిరంతరం శ్రమించే జర్నలిస్టులను గౌరవించాల్సింది పోయి, బస్సుల్లోంచి దించివేయడం లేదా కించపరిచేలా మాట్లాడటం ఎంతమాత్రం సమర్థనీయం..?*




**మంచిర్యాల టౌన్, జూన్ 09, (విజన్ ఆంధ్ర) :** నిత్యం ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉండే పాత్రికేయులు అంటే ఆర్టీసీ సిబ్బందికి ఎందుకు ఇంత అలుసైపోయిందని జర్నలిస్టు లు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం గుర్తించిన పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డు తో పాటు బస్సు ప్రయాణం పాసులు మంజూరు చేస్తారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి అలాగే రాష్ట్రంలో మూడో వంతు టికెట్ ద్వారా ప్రయాణించడానికి వారికి ప్రభుత్వం కేటాయించిన బస్సు పాస్ ఉపయోగపడుతుంది. అందులో భాగంగా వృత్తి రీత్యా జర్నలిస్టులు పాలు ప్రాంతాలకు నిత్యం ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. ఆ ప్రయాణ సమయంలో కొందరు డ్రైవర్లు కండక్టర్లు అత్యుత్సాహన్ని ప్రదర్శిస్తూ, ఏదో ఒక తిరకాసు పెట్టి జర్నలిస్ట్ లను కిందికు దింపేస్తూ అవమానపరుస్తున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. ఇలా ఎన్నో అవమానాలు సహితం భరిస్తూ జర్నలిస్టులు తమ వృత్తిని కొనసాగిస్తున్నారు. ఇక ఏసీ బస్సులో అయితే చెప్పనక్కర్లేదు... డ్రైవర్లు కండక్టర్లు ఏదో తమ జేబు నుంచి డబ్బులు ఇస్తున్నట్టు వ్యవహరిస్తూ జర్నలిస్టులకు అస్సలు విలువ ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకొంటామని చెప్పి, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారు. తమకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చింది మా విలువలు పడగొట్టుకోవడానికా..! అని కొందరు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర కీలకంగా వ్యవహరించిన విషయం మర్చిపోయిన కొందరు ఆర్టీసీ సిబ్బంది ఇలా వ్యవహరించటం శోచనీయం. నిబంధనలపై స్పష్టత లేకపోవడం లేదా డ్రైవర్, కండక్టర్లకు సరైన అవగాహన కల్పించకపోవడం వల్ల ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నాయి. జర్నలిస్టుల పట్ల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రయాణం చేయడానికి చర్యలు తీసుకోవాలని ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర ఆర్టీసీ సీఎండి ని కలిసి ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.

### ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై ఏం చేయాలి?

డ్రైవర్ లేదా కండక్టర్ దురుసుగా ప్రవర్తించినప్పుడు అక్కడితో వదిలేయకుండా, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి అధికారికంగా తీసుకెళ్లడానికి కింది మార్గాలను ఉపయోగించండి. ట్విట్టర్ (ఎ) ద్వారా తక్షణ ఫిర్యాదు: ఆర్టీసీ యాజమాన్యం మరియు ఉన్నతాధికారులు సోషల్ మీడియా ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తున్నారు. మీ ప్రయాణ సమయం, బస్సు నంబర్, రూట్, డిపో పేరు పేర్కొంటూ కింది ఖాతాలను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేయండి.

1. @tgsrtcmd (TGSRTC మేనేజింగ్ డైరెక్టర్)
2. @PonnamPrabhakar (రవాణా శాఖ మంత్రి)
3. @IPRTelangana (సమాచార పౌర సంబంధాల శాఖ)
4. 24/7 కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదు : TGSRTC వారి అధికారిక కస్టమర్ కేర్ నంబర్లయిన 040-69440000 లేదా 040-23450033 కు ఫోన్ చేసి నేరుగా లైవ్ గా మాట్లాడి మీ ఫిర్యాదును నమోదు చేయించి, 'కంప్లైంట్ నంబర్' తీసుకోండి.

### యూనియన్లు, మీడియా అకాడమీ ద్వారా ఒత్తిడి

వ్యక్తిగత ఫిర్యాదులను పట్టించుకోనప్పుడు, స్థానిక జర్నలిస్ట్ సంఘాలు లేదా తెలంగాణ మీడియా అకాడమీ ప్రతినిధుల ద్వారా ప్రాంతీయ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ లేదా డిపో మేనేజర్ ను కలిసి రాతపూర్వక ఫిర్యాదు అందజేయడం ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకురావచ్చు.

జర్నలిస్టుల గుర్తింపు కార్డులు మరియు బస్ పాస్‌ల గడువును ప్రభుత్వం అప్పుడప్పుడు పొడిగిస్తూ ఉత్తర్వులు ఇస్తోంది. ఆర్టీసీ క్షేత్రస్థాయి సిబ్బందికి దీనిపై అవగాహన లేకపోవడం కూడా వివాదాలకు కారణమవుతోంది. కాబట్టి ప్రయాణ సమయంలో అధికారిక జీవో కాపీ లేదా ఐపీఆర్ ప్రెస్ నోట్లను ఫోన్‌లో సిద్ధంగా ఉంచుకోవడం మంచిది.

### ఆత్రం రాము - ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు

మాకు ప్రభుత్వం నుండి ఉచిత బస్సు పాసులు మంజూరు చేసినప్పటికీ కొందరు డ్రైవర్ కండక్టర్లు తరచూ జర్నలిస్టులను అవమానిస్తూ కిందికి దింపేయడం జరుగుతుంది. ఇలాంటి సంఘటనలు ఎక్కడా పునారావృతం కాకుండా రాష్ట్ర ఆర్టీసీ సీఎండి చూడాలని కోరారు.

### విజయ భాస్కర్ - ఆర్ ఎం ఆదిలాబాద్ రీజియన్..

జర్నలిస్టులకు ఉన్న హక్కులను ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు గాని అవమానించి ఏదైనా సమస్య సృష్టిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన "విజన్ ఆంధ్ర" కు తెలిపారు.

# ఆనందభాష్పాల అమ్మా నాన్నకు ప్రేమతో!!

- అమ్మానాన్నల కష్టానికి పిల్లల 'టాప్' గిఫ్ట్
- టెన్త్ టాపర్లచే వారి తల్లిదండ్రులకు ఘన సన్మానం
- ఎంత ఎదిగినా అమ్మానాన్నలను మరువొద్దు
- ఢిల్లీ స్థాయి బాధ్యతల్లోనూ.. సొంత గడ్డపై ప్రేమ
- విద్యార్థులకు రోల్ మోడల్ 'వడ్డేపల్లి రామచందర్'
- 20 ఏళ్ల బంధం.. కష్టకాలంలో తోడు
- పదవులు వస్తాయి.. పోతాయి, మీ ప్రేమే నా ఆస్తి
- లకరోనా వేళ నా భర్తే నాకు దేవుడు
- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి





పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 9 (విజన్ ఆంధ్ర) : రామగుండం నియోజకవర్గ గడ్డపై భావోద్వేగాలు వెల్లువెత్తిన వేళ, పదవ తరగతి టాపర్ల ప్రతిభను కొనియాడుతూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మా నాన్నకు ప్రేమతో" పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం అశేష జనవాహిని మధ్య కంటిపాపలాంటి జ్ఞాపకంగా నిలిచిపోయింది. ముఖంపై చిరునవ్వు, గుండెల్లో కాస్త భావోద్వేగం దాచుకుని మైక్ అందుకున్న సంధ్యారాణి.. తన ప్రాణసమానులైన ప్రజలకు, ఆడపడుచులకు, రేపటి భవిష్యత్తును మోసుకొచ్చిన విద్యార్థులకు హృదయపూర్వక వందనాలు అర్పిస్తూ, "మనం ఏ స్థాయికి ఎదిగినా నడిపించే శక్తులు జన్మనిచ్చిన అమ్మ, నూరేళ్ల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాన్న మాత్రమేనని, నేటి పిల్లల విజయం వెనుక ఆ తల్లి కన్నీళ్లు, తండ్రి కష్టాలు దాగున్నాయని" సెంటిమెంట్‌ను పండించారు. ఈ అద్భుతమైన వేదికకు సరికొత్త ఐకానిక్ హుందాతనాన్ని తెచ్చిన ముఖ్య అతిథి, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రయాణం పిల్లలకు ఒక రోల్ మోడల్ అని, ఢిల్లీ స్థాయిలో సమాజ వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తూ మన ప్రాంత పిల్లలను దీవించడానికి రావడం తమ అదృష్టమని ఆమె కొనియాడారు. కేవలం ఎన్నికల కోసమో, పదవుల కోసమో కాకుండా.. ఈ మట్టితో, ఇక్కడి ప్రజలతో గత 20 సంవత్సరాలుగా ఒక కూతురిగా, అక్కగా, చెల్లెలిగా సాగుతున్న తన పేగు బంధాన్ని గుర్తుచేసుకుంటూ సంధ్యారాణి కాస్త ఎమోషనల్ అయ్యారు. ఆనాడు కరోనా మహమ్మారితో ప్రపంచం వణికిపోతూ, కన్నవారిని ముట్టుకోవడానికి కూడా జనం భయపడిన చీకటి రోజుల్లో, ప్రాణాలకు తెగించి తాను చేసిన సేవలు పబ్లిసిటీ కోసం కాదని.. ఒక మహిళగా, తల్లిగా తన బాధ్యతగా భావించి చేశానని, ఆ క్లిష్టసమయంలో తన భర్త "కందుల పోషం" అందించిన తోడ్పాటు వల్లే ఆయన తనకు దేవుడిగా నిలిచారని కళ్లల్లో తడితో వివరించారు. ఆ అచంచలమైన నమ్మకమే నేడు తనను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మీ ముందు నిలిపిందని, పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ.. ఈ 20 ఏళ్లలో తాను సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమేనని స్పష్టం చేశారు. టెన్త్ క్లాస్ అనేది జీవితంలో ఒక మైల్‌స్టోన్ మాత్రమేనని, రేపు పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు లేదా దేశాన్ని నడిపించే లీడర్లుగా ఏ లగ్జరీ కార్లలో తిరిగినా.. చేతులు అరిగేలా పనిచేసిన అమ్మానాన్నలను గుండెల్లో పెట్టుకోవడమే అసలైన గిఫ్ట్ అని మోడర్న్ యూత్‌కు హితవు పలికారు. పిల్లలకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇవ్వాలని తల్లిదండ్రులను కోరుతూ, ఈ రోజు తామిచ్చే జ్ఞాపికలు కేవలం షీల్డ్‌లు కావు.. మీ భవిష్యత్తుకు గ్రీన్ సిగ్నల్స్ అని, పెద్దల ఆశీస్సులతో ఈ కందుల సంధ్యారాణి సామాజిక సేవ ఇలాగే కొనసాగుతుందని ప్రకటిస్తూ.. "జై హింద్.. భారత్ మాతా కీ జై" అంటూ కార్యక్రమంను ఉర్రూతలూగించారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం,

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూన్.09(విజన్ ఆంధ్ర): సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు మరియు స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ 202627 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు లిజిల్లా సంక్షేమ అధికారి యం. సబితలి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణ అసాధారణ ప్రతిభాపాటలు, ఆటలు, కళలు, సాహిత్యం, సామజిక సేవ, ధైర్యసాహస కార్యక్రమాలు తదితర అంశాలో అవార్డులను అందజేయబడుతుందని తెలిపారు. ఈ అవార్డుల కోసం బాలలు 5 ఏళ్ళు ఆపైబడి 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు ( 31 జూలై 2026 లోపు) ఉండాలి. అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు కల్గి ఉండాల్సిన అర్హతలు ఏడేళ్ళ ఆపైన బాల, బాలికల కోరకు అద్భుతంగా కృషి చేసి బాలల జీవితాల్లోకి మార్పుచెందినవై ఉండాలన్నారు. అర్హులైన బాల, బాలికలు ఆన్ లైన్లో https://awards.gov.in అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 31 జూలై 2026 లోపు దరఖాస్తులు చేసుకొగలరని కోరారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు, ఒక కాపీని జిల్లా బాల రక్షా భవన్, సఖి (వన్ స్టాప్ సెంటర్), మొదటి అంతస్తుపైన, నర్సంపేట రోడ్, మహబూబాబాద్ నందు సమర్పించగలరని ఈ సందర్భంగా అధికారి తెలిపారు.

## అత్యవసర పరిస్థితుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఐడీఓసీ సెక్షన్ సూపరింటెండెంట్లతో సమీక్ష సమావేశం
- భూభారతి దరఖాస్తులు, విపత్తు నిర్వహణపై దిశానిర్దేశం

రాజన్న సిరిసిల్ల, జూన్ 9 (విజన్ ఆంధ్ర బ్యూరో): భారీ వర్షాలు, వరదలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్తో కలిసి వివిధ శాఖల సెక్షన్ సూపరింటెండెంట్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ, భూభారతి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలు, సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విపత్తుల సమయంలో స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల సెక్షన్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చదువుల గుడిలో తీరని కష్టాలు..!!

- భవిష్యత్తు భారతంపై 8ఏళ్లుగా నిర్లక్ష్యం..!!
- వర్షం వస్తే చెరువును తలపిస్తున్న క్లాస్‌రూమ్‌లు
- టాయిలెట్లు లేక పొదల్లోకి పరుగులు.
- కలెక్టర్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం.

**చదువుకోవాలా.. సమస్యలతో పోరాడాలా..? అంటున్న 400 మంది గురుకుల విద్యార్థులు..! విద్యార్థుల ఎనిమిదేళ్ల నరకయాతనకు ముగింపు ఎప్పుడు? ప్రశ్నించే గొంతుకలకు సమాధానం ఏది..? విద్యార్థుల ఆక్రందనలు, వారి దుర్భర స్థితి పై "విజన్ ఆంధ్ర" అందిస్తున్న ప్రత్యేక కథనం...**



**ములుగు, జూన్ 09 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) :** విద్య అంటే వెలుగు అంటారు. కానీ ములుగు జిల్లా (ఏటూరునాగారం కు చెందిన ) మల్లంపల్లిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల లో చదువుకుంటున్న 400 మంది విద్యార్థుల జీవితం మాత్రం చీకటిమయంగా మారింది. గత 12 ఏళ్లుగా కనీస సౌకర్యాలు లేని పాత భవనంలో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. కలెక్టర్‌కు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత నెల 25వ తేదీ సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో పిల్లల తల్లిదండ్రులు మరోసారి జిల్లా కలెక్టర్ ను కలిసి మొరపెట్టుకున్నారు. తమ పిల్లలకు కనీసం మౌలిక సదుపాయాలైనా కల్పించాలని కన్నీళ్లతో వేడుకున్నారు.



### 3.5 లక్షల కిరాయి, సౌకర్యాలు సున్నా

ప్రభుత్వం నెలకు 3.5 లక్షల రూపాయల కిరాయి చెల్లిస్తున్న పాత భవనంలోనే ఈ గురుకులం నడుస్తోంది. కానీ ఆ భవనం పరిస్థితి మాత్రం అధ్వాన్నంగా ఉంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు, వర్షపు నీళ్లు అన్ని తరగతి గదుల్లోకి దూసుకొచ్చి క్లాస్‌రూమ్‌లను చెరువులుగా మారుస్తున్నాయి. చదువు ఎలా సాగుతుందో విద్యార్థులకే తెలియాలి.

### ఒకే గదిలో తినడం, చదవడం, పడుకోవడం

డైనింగ్ హాలు లేకపోవడంతో విద్యార్థులు క్లాస్‌రూమ్‌లోనే భోజనం చేయాల్సి వస్తోంది. అదే గదిలో చదువు, అదే గదిలో నిద్ర. పరిశుభ్రత అనే మాటకు అక్కడ తావు లేదు. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రిపూట భద్రతకు కూడా గ్యారంటీ లేదు.



### టాయిలెట్లు లేవు, బహిర్భూమే దిక్కు



పాఠశాలలో టాయిలెట్లు పూర్తిగా పాడైపోయాయి. దీంతో 400 మంది బాలురు చెట్ల పొదల్లోకి, బహిర్భూమికి వెళ్లాల్సి వస్తోంది. రాత్రివేళ మరుగుదొడ్లకు వెళ్లాలంటేనే భయం పట్టుకుంటుంది.

### ఒకే బోరు కింద 400 మంది స్నానం

స్నానపు గదులు లేకపోవడంతో విద్యార్థులు మామిడి తోటలోనే స్నానాలు చేయాల్సి వస్తోంది. పాఠశాలలో ఒకే ఒక బోరు ఉంది. ఆ బోరు కిందనే 400 మంది విద్యార్థులు వరుసల్లో నిలబడి స్నానాలు చేయాల్సిన దుస్థితి. కనీస గోప్యత కూడా లేకుండా పోయింది.

### కరెంటు పోతే చీకటే

తరగతి గదులకు కిటికీలు లేవు. ఉన్న ఫ్యాన్లు కూడా సరిగా తిరగవు. వేసవిలో ఉక్కపోతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనరేటర్ లేకపోవడంతో కరెంటు పోతే చదువు ఆగిపోతుంది. వర్షాకాలంలో కరెంటు ఎక్కువగా పోతుంది. అప్పుడు చార్జింగ్ బల్బు కూడా లేక విద్యార్థులు చీకట్లోనే ఉండాల్సి వస్తోంది. దోమల బాధ తీర్చడానికి కిటికీలకు మెస్సులు కూడా లేవు.

### పేరెంట్స్ ఆవేదన

"మా పిల్లలను చదివించుకుందామని గురుకులంలో చేర్పిస్తే ఇలాంటి నరకంలో పడేస్తామనుకోలేదు. 12 ఏళ్లుగా ఇదే పరిస్థితి. కలెక్టర్‌కు ఎన్నిసార్లు చెప్పుకున్నా ఎవరూ పట్టించుకోరు. మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి?" అని తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. పిల్లలకు మంచి భవనం, డైనింగ్ హాలు, టాయిలెట్లు, స్నానపు గదులు, కాంపౌండ్, జనరేటర్, ఫ్యాన్లు, మెస్సులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని



తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. "మా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడవద్దు. వెంటనే స్పందించి మరో భవనం లోకి రెసిడెన్షియల్ స్కూలు మార్చాలన్నారు లేదా కొత్త భవనం నిర్మించండి" అని కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

ప్రభుత్వం గురుకులాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోంది. కానీ మల్లంపల్లి గురుకులంలో మాత్రం 08 ఏళ్లుగా ఈ దుస్థితి కొనసాగుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.